


RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 283 | బుధవారం 20 నవంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 283 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 20 WEDNESDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00

# పెచ్చు మీరు పోతున్న భూకబ్జాలు

- ప్రభుత్వాలు మారనా.... ఆగని భూకబ్జాలు.
- కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న రెవిన్యూ యంత్రాంగం....?
- గతంలో (వసూళ్ల కోసం) ఇన్చార్జిగా పని చేసిన వారికి ప్రస్తుతం వీఆర్వో బాధ్యతలా...?
- ప్రశ్నిస్తున్న వారిపై వేధింపులు.....?
- జగనన్న కాలనీ చుట్టూ...... మొత్తం దోపిడినే
- రాజకీయ ఒత్తిళ్లకు బలైపోయిన రెవెన్యూ యంత్రాంగం.

3వ పేజీలో




# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి




రామసముద్రం,బాపట్ల ,నవంబర్ 19 : ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి అధికారులు మిషన్ మోడ్ లో పని చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మార్గ నిర్దేశం చేశారు.బి డబ్ల్యు ఎస్ ఎం (డిస్ట్రక్ట్ వాటర్ శానిటేషన్ మిషన్) జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కమిటీకి కన్వీనర్ గా ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ వ్యవహరించగా మరో 14 శాఖల జిల్లా అధికారులు కమిటీలో సభ్యులుగా ఉన్నట్లు కలెక్టర్ ప్రకటించారు. కొళాయి కనెక్షన్ లతో స్వచ్ఛమైన నీటిని ప్రతి ఇంటికి అందించడమే లక్ష్యమన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కమిటీదేనని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించడం, వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం పకడ్బందీగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కమిటీపై ఉందని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 3.64 లక్షల గృహాలు ఉండగా, 1.48 లక్షల గృహాలకు కొళాయిలు బిగించినట్లు తెలిపారు. మిగిలిన 2.16 లక్షల గృహాలకు కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. జిల్లా పరిషత్ నిధులతో పనులు చేపట్టాలన్నారు. చీరాల వేటపాలెం మండలాలలో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.160 కోట్ల నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలన్నారు. జనజీవన్ మిషన్ కింద పెండింగ్ పనులన్నీ మంజూరు కొరకు ప్రభుత్వానికి నివేదించాలని తీర్మానించినట్లు తెలిపారు.వ్యక్తిగత, సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలలో అధికారులు లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు మరింత మెరుగుపడేలా పర్యవేక్షణ కొరకు మండల స్థాయి అధికారులతో కమిటీలు వేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# విశ్లేషణాత్మకంగా ఆలోచించడం అలవరుచుకోవాలి

రామసముద్రం,బాపట్ల ,నవంబర్ 19 : ఎంచుకున్న లక్ష్యాల సాధనకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి విద్యార్థులకు సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పోలీస్ సిబ్బందికి, వివిధ కళాశాలు, పాఠశాలల విద్యర్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలగా నిలిచిన వారికి మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ నగదు బహుమతులను, ధృవపత్రాలను అందచేసినారు. విజేతలకు ప్రథమ బహుమతికి రూ.5,000/- ద్వితీయ బహుమతి రూ.3,000/-తృతీయ బహు మతి రూ.2,000/- నగదు బహుకరిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 31 వ తేది వరకు "పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు" నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు యువతకు, ప్రజలకు తెలియజేసే విధంగా వివిధ రకాల కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. అందులో భాగంగా జిల్లాలోని పోలీస్ సిబ్బందికి, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బందికి "ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు", విధ్యార్థులకు "సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర" అను అంశాలపై పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. పోటీలలో పాల్గొని వ్యాసరచనలు అద్భుతంగా రాసి విజేతలుగా నిలిచిన వారిని ఈ రోజు అభినందించి నగదు బహుమతులు అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతూ ప్రతి విషయాన్నీ విశ్లేషణాత్మ కంగా ఆలోచించడం అలవరుచుకోవాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకొని మంచి గుర్తింపు పొంది సమాజానికి, తల్లిదండ్రులు, గురువు లకు మంచి పేరు తేవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి జోక్యంతోనే మణిపూర్‌లో మళ్లీ శాంతి: మల్లికార్జున ఖర్గే



దిల్లీ: ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో కొంతకాలంగా మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరారు. ఈ మేరకు ఆయన రెండు పేజీల లేఖ రాశారు.

3వ పేజీలో

# అయ్యప్ప భక్తులకు శుభవార్త.. శబరిమలకు 26 ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్: శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. శబరిమల క్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లోని వేర్వేరు ప్రాంతాలను కలుపుతూ మొత్తం 26 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది.నవంబర్ 18 (ఈ రైలు ఇప్పటికే బయల్దేరింది), నవంబర్ 25, డిసెంబర్ 2, 9, 16 తేదీల్లో మచిలీపట్నం - కొల్లాం మధ్య (రైలు నం.07145) బీ నవంబర్ 20, 27, డిసెంబర్ 4, 11, 18 మధ్య కొల్లాం- మచిలీ పట్నం (రైలు నం.07146) మొత్తం 10 సర్వీసులు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఇవి కాకుండా 23, 30 తేదీల్లో మచిలీపట్నం- కొల్లాం (రైలు నం.07147), తిరుగు ప్రయాణంలో నవంబర్ 25, డిసెంబర్ 1 తేదీల్లో మరో 2 రైళ్లను (రైలు నం.07148) నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.మౌలాలి (హైదరాబాద్)- కొల్లాం (రైలు నం.07143) మధ్య నవంబర్ 22, 29, 6, 13, 20, 27 తేదీల్లోబీ కొల్లాం - మౌలాలి (రైలు నం.07144) మధ్య నవంబర్ 24, డిసెంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో మొత్తం 12 సర్వీసులు నడపనున్నట్లు పేర్కొంది.



# ప్రజల డబ్బుతో విలాసాలను ఎవరూ అంగీకరించరు: మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి: వైకాపా హయాంలో రుషికొండపై 58

3వ పేజీలో

# దిల్లీ కాలుష్యం ఎఫెక్ట్.. వర్చువల్‌గా జడ్జీల వాదనలు: సీజేఐ



దిల్లీ: దేశ రాజధానిలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం నేపథ్యం లో సుప్రీంకోర్టు భారత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక సూచనలు చేశారు.

# వివేకా హత్య కేసు.. వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డికి సుప్రీం నోటీసులు



దిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైకాపా ఎంపీ అవినాశ్‌రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.అప్రూవర్‌ను శివశంకర్‌రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి బెదిరించాడని వివేకా కుమార్తె సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోర్టుకు తెలిపారు. ఈ కేసులో శివశంకర్‌రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డికి నోటీసులు ఇచ్చింది. అవినాశ్ బెయిల్ రద్దు చేయాలంటూ సునీత వేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.మరోవైపు తమపై నమోదు చేసిన కేసులను క్వాష్ చేయాలని సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ ఎస్పీ రాంసింగ్ దాఖలు చేసినా పిటిషన్‌పైనా విచారణ జరిగింది. వివేకా హత్య కేసు పరిణామాలను లూథ్రా కోర్టుకు వివరించారు. ప్రతివాదులకు సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సునీత, రాజశేఖర్‌రెడ్డి, రాంసింగ్ సుప్రీంను ఆశ్రయించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## రగులుతున్న అగ్నిపర్వతం!

ఏణ్ణర్ధం దాటినా... మణిపుర్ మండుతూనే ఉంది. జాతుల మధ్య ఘర్షణ తగ్గకపోగా, అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా పదిరోజుల క్రితం ఓ కుకీ మహిళ అత్యాచారం - హత్య, దానికి ప్రతిగా మెయితీలపై కుకీ తీవ్రవాదుల దాడులు, చివరకు ఓ సహాయ శిబిరం నుంచి నవంబర్‌లో అపహరణకు గురైన ఓ పసిబిడ్డతో సహా ఆరుగురు అమాయక మెయితీలు ప్రాణాలు కోల్పోవడం...

ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది.

సీఎం సహా రాష్ట్రంలో ప్రజా ప్రతినిధుల ఇళ్లపై దాడులతో చివరకు రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో కర్ఫ్యూ, ఇంటర్నెట్ స్తంభన, వివాదాస్పదమైన సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం విధింపు, కేంద్రం నుంచి అదనపు బలగాలను పంపడం దాకా వెళ్ళింది. ప్రభుత్వ మనుగడకు ముప్పేమీ లేకున్నా, బీజేపీ సర్కారుకు తమ మద్దతును ఉపసంహరించుకున్నట్టు నేషనల్ పీపుల్స్ పార్టీ ప్రకటించడం మిత్రుల్లోనూ బీజేపీ పట్ల పెరుగుతున్న అసంతృప్తికి నిదర్శనం.గత 2023 మేలో హింసాకాండ మొదలైనప్పటి నుంచి జాతుల ఘర్షణల్లో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 60 వేల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. ఎంతసేపటికీ బాహ్య శక్తులు కారణమంటూ ఆరోపించడం, శుష్కవాగ్దానాలు చేయడమే తప్ప, రాష్ట్రం రావణకాష్ఠమైనా పరిస్థితిని అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు పూర్తిగా విఫలమయ్యారు.మణిపుర్ సామాజిక - ఆర్థిక జీవితంలో జాతుల ఉనికి అత్యంత కీలకమైనది. దాన్నిబట్టే ఆ ఈశాన్య రాష్ట్రంలో భూములపై హక్కులు, తదనుగుణంగా రాజకీయ సైద్ధాంతిక విభేదాలు రూపు దిద్దుకుంటూ వచ్చాయి. దాదాపు డజనుకు పైగా గిరిజన తెగలను కలిపి, బ్రిటీషు పాలనా కాలంలో కుకీలు అని పేరుపెట్టారు. విభిన్న జాతుల్లో ప్రధానమైనవైన మెయితీ వర్గానికీ, కుకీలకూ మధ్య పాలకులు తమ స్వార్థప్రయోజనాల కోసం అగ్నికి ఆజ్యం పోశారు.అదే అసలు సమస్య. జనరల్ వర్గానికి చెందిన మెయితీలు తమకు కూడా షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) హోదా కల్పించాలని కోరు తున్నారు. అయితే, దానివల్ల తమ ప్రయోజనాలు దెబ్బ తింటాయని కుకీల ఆందోళన. మరోపక్క మిజోరమ్‌తోనూ, పొరుగున మయన్మార్‌లోని చిన్ రాష్ట్రంతోనూ జాతి సంబంధాలున్న కుకీల వాంఛ వేరు. మణిపుర్ నుంచి తమ ప్రాంతాన్ని విభజించి, ప్రత్యేక పాలనా వ్యవస్థ ఏర్పాటు చేయాలని వారు బలంగా వాదిస్తున్నారు.ఇది చాలదన్నట్టు మెయితీ వర్గానికి చెందిన మణిపుర్ ప్రస్తుత ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ, కుకీలను అణచివేస్తున్నారనే అభిప్రాయం రోజురోజుకూ బలపడుతూ వచ్చింది. ప్రస్తుత పరిస్థితికి ప్రధాన కారణమయ్యాయి.కారణాలు ఏమైనా, రాష్ట్రంలోని బీజేపీ పాలిత ప్రభుత్వ సారథి అన్ని వర్గాలనూ ఒక తాటి మీదకు తీసుకురావడంలో విఫలమవడంతో బాధ్యత అంతా కేంద్రం భుజాల మీద పడింది. కేంద్ర హోమ్‌శాఖ మొన్న అక్టోబర్‌లో మెయితీ, కుకీల వర్గాల రాజకీయ ప్రతినిధులతో సమావేశం జరిపింది కానీ, శాంతిసాధన దిశగా అడుగులు పడలేదు. ప్రత్యేక శాసనవ్యవస్థతో కూడిన కేంద్ర పాలిత ప్రాంతం తమకు కావాల్సిందేనని కుకీలు భీష్మించుకు కూర్చున్నారు.మణిపుర్ విభజనతో మాత్రమే సాధ్యం. అయితే, కేంద్ర జోక్యంతో సమస్యను పరిష్కరించవచ్చని ఇప్పటికీ కుకీలు భావిస్తున్నారు. ఇంత సంక్షోభంలోనూ అది ఓ సానుకూల అంశం. ఢిల్లీ పెద్దలు దాన్ని వినియోగించుకోవాలి. కానీ, అలా జరుగుతున్నట్టు లేదు.విధానపరంగా, రాజకీయంగా సీఎం విఫలమయ్యారని తెలుస్తున్నా, గద్దె మీది బీరేన్‌సింగ్‌ను మార్చడానికి బీజేపీ, కేంద్రంలోని ఆ పార్టీ పెద్దలు ఎందుకు ముందుకు రావడం లేదో తెలియదు. బీరేన్‌పై అంత ప్రేమ ఎందుకన్నది బేతాళప్రశ్న. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ప్రగతి అంటే ఇదేనా? మణిపుర్‌ను దేశంలో అంతర్భాగమని వారు అనుకోవట్లేదా? ఈశాన్యంలో పార్టీ విస్తరణపై ఉన్న శ్రద్ధలో కాసింతైనా శాంతిస్థాపనపై కాషాయ పెద్దలకు ఎందుకు లేదు?అంతకంతకూ క్షీణిస్తున్న పరిస్థితులు ప్రభుత్వంతో పాటు రాజకీయ పక్షాలు సైతం బాధ్యతను వదిలేశాయనడానికి సూచన. ఈ సంక్షుభిత ఈశాన్య రాష్ట్రానికి ఇప్పుడు కాస్తంత సాంత్వన కావాలి. బాధిత వర్గాలన్నిటినీ ఓదార్చి, ఉపశమనం కలిగించే పెద్ద మనసు కావాలి. పౌరసమాజాన్ని కూడా భాగస్వామ్యపక్షం చేసి, సమస్యకు రాజకీయ పరిష్కారం చూడడమే మార్గం. అందుకు కేంద్ర సర్కారు ఇప్పటికైనా చిత్తశుద్ధితో చొరవ తీసుకోవాలి.పాలకులు మణిపుర్‌ను వట్టి శాంతిభద్రతల కోణం నుంచే చూస్తే కష్టం. దాని వల్ల సామాన్య ప్రజానీకానికీ, ఈశాన్య ప్రాంతంలోని సాయుధ బలగాలకూ కష్టాలు పెరుగుతాయి. రాష్ట్రంలో చేజారిన పరిస్థితుల్ని ఇప్పటికైనా చక్కదిద్దేందుకు కేంద్రం ప్రయత్నించకపోతే, అది దేశ సమగ్రతకే ప్రమాదం. పొరుగున మయన్మార్, బంగ్లాదేశ్‌లలో సంక్షుభిత వాతావరణం నెలకొని ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో అప్రమత్తత అత్యవసరం.అనేక సాయుధ తీవ్రవాద గ్రూపులతో, ఇట్టే చొరబాట్లకు చాలా అవకాశం ఉన్న సరిహద్దుల్లో మణిపుర్ ఉందని విస్మరించరాదు. కేవలం సాయుధ బలగాల మోహరింపుతో అక్కడ శాంతి సాధ్యంకాదు. హింసలో తాత్కాలిక విరామాన్ని చూపి, అదే శాంతి అని నమ్మబలకడం మూర?త్వం. అన్ని వర్గాల మధ్య సామరస్యం, సహజీవనం సాగేలా రాజకీయ ఏర్పాటు చేయగలిగితేనే హింసకు తెర పడుతుంది.కేంద్రం ఇప్పటికైనా చిత్తశుద్ధితో అందుకు సర్వశక్తులూ ఒడ్డాలి. లేదంటే, అగ్ని పర్వతం సమీపంలోనే ఉన్నా అలసత్వంతో వ్యవహరిస్తున్నట్టే! దాదాపు 33 లక్షల సోదర భారతీయ జనాభాను స్వార్థ ఆర్థిక, అధికార ప్రయోజనాల కోసం గాలికి వదిలేస్తున్నట్టే! గుజరాత్, ముజఫర్ నగర్, ఢిల్లీ లాంటి అనేక చోట కొద్ది రోజుల్లో హింసకు ముకుతాడు వేయగలిగినచోట ఇన్ని నెలలుగా ఒక రాష్ట్రాన్ని మంటల్లో వదిలేయడం ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశ పాలకులకు సిగ్గుచేటు!

# ఘనంగా ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

## విద్యార్థులచే ర్యాలీ మానవహారం: పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం





రామసముద్రం నవంబర్ 19 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో భాను ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నాయక్ సచివాలయం సిబ్బందితో కలిసి స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులచే పాఠశాల నుండి చెక్పోస్ట్ అంబేద్కర్ కూడాలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో భాను ప్రసాద్ మాట్లాడుతూ పారిశుధ్యం ద్వారా గౌరవం మరియు ఆరోగ్యాన్ని నిర్ధారించడం పిఐబి ఢిల్లీ ద్వారా పోస్ట్ చేసిన 18 నవంబర్ 2024 3:35 గంటల కు ప్రపంచ టాయిలెట్ డే, ఏటా నవంబర్ 19 న జరుపుకుంటారు.ఇది ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం మరియు అత్యవసర పారిశుద్ధ్య సంక్షోభాన్ని పరిష్కరించడానికి చర్య తీసుకోవడానికి ఉద్దేశించిన అధికారిక ఐక్యరాజ్యసమితి. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 6: 2030 నాటికి అందరికీ నీరు మరియు పారిశుధ్యాన్ని నిర్ధారించడంలో భాగంగా సురక్షితమైన మరియు అందుబాటులో ఉండే టాయిలెట్ సౌకర్యాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం కోసం ఈ రోజును 2013 నుండి జరుపుకుంటారు.ఈ సంవత్సరం థీమ్ ' టాయిలెట్లు - శాంతి కోసం ఒక ప్రదేశం'. సంఘర్షణ, వాతావరణ మార్పు, ప్రకృతి వైపరీత్యాలు మరియు వ్యవస్థాగత కారణంగా బిలియన్ల మంది ప్రజలు పారిశుధ్యానికి ముప్పును ఎదుర్కొంటున్నారు.ఎవరైనా టాయిలెట్స్ లేకపోయినా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సాంక్షన్ అయ్యేలా చూసుకోవాలని తెలిపారు. చెత్తాచెదారం బహిరంగ ప్రదేశాల్లో వెయ్యరాదని మల్ల మూర్త విసర్జన బహి రంగ ప్రదేశాల్లో చేయ రాదని తెలిపారు. ఘనంగా పారిశుద్ధ కార్మికులను సన్మానించిన మండల టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్. రామసముద్రం సచివాలయ పరిధిలో రామసముద్రం మండల కేంద్రంలో ఉన్నటువంటి పారిశుద్ధ్య కార్మికులను ప్రపంచ మరుగుదొడ్ల దినో త్సవం సందర్భంగా పారిశుద్ధ కార్మికులను ఘ నంగా స న్మానించారు.వారు చేసిన సేవలను కొనియా డారు. ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు నిత్యం సెలవ లేకుండా పండగ రోజు కూడా ప్రతిరోజు ఉదయం 5 గంటలకే తమ విధుల్లోకి చేరి పారిశుద్ధ్యని చేస్తుంటారని వారి లేని సమాజాన్ని ఊహించుకోవడానికి చాలా దుర్భరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్,టిడిపి నాయకులు కృష్ణప్ప,బాలాజీ,శివ,చొక్కాడ్లపల్లి రమణ,ప ంచాయతీ కార్యదర్శులు నాయక్,లత, ఉపాధ్యాయులు, సచివాలయ పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది.





# వృద్ధాప్యంలో ఉన్న వారిని బాగా చూసుకోవాలి



రాయల్ జర్నలిజం,రాయచోటి, నవంబర్19: వృద్ధాప్యంలో ఉన్న అవ్వా తాతలను బాగా చూసుకోవాల్సిన బాధ్యత కుటుంబంలోని ప్రతి ఒక్కరి పైన ఉందని సంబేపల్లి హై స్కూల్ చిన్నారులు సూచించారు. 'ప్రతిరోజు ఒక వినూత్న కార్యక్రమం' లో భాగంగా మంగళవారం ఉదయం పాఠశాల ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయిని రాపూరి సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులు స్కిట్ ను ప్రదర్శించారు. అవ్వ తాతలను సరిగా చూడకుండా వారిని వృద్ధాశ్రమంలో చేర్చడానికి ప్రయత్నం చేస్తున్న అమ్మానాన్నలకు కనువిప్పు కలిగేలా వారి కూతురు మాట్లాడిన తీరు, తాను పెరిగి పెద్దయిన తర్వాత తన అమ్మానాన్నలను కూడా వృద్ధాశ్రమంలో చేరుస్తానని చెప్పడం ఈనాటికకు కొసమెరుపుగా ఉంది. వృద్ధులు ఖాళీగా, పని పాట లేకుండా ఉంటారని వారిని అలుసుగా చూడకూడదని, జీవితంలో పడరాని కష్టాలు పడి మనలను వారు పెంచి పెద్ద చేయడం జరిగిందని విద్యార్థులుచెప్పడం పలువురిని ఆకర్షించింది. ప్రతిరోజు అవ్వతాతలతో ప్రేమగా మాట్లాడాలని, వారు చెప్పేది వినాలని, అంతేకాక దైనందిక పనుల్లో వారికి సహాయం చేయడం, వారితో కలిసి టీవీ చూడడం, వారి పాదాలకు మసాజ్ చేయడం వంటి పనులు చేయడం వలన వారు ఒంటరితనం నుండి బయటపడతారని చిన్నారులు ఇచ్చిన సందేశం ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసేలా చేసిందని పలువురు వ్యాఖ్యానించారు. చివరగా ఈ నాటికలో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రెడ్డి శేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మైనర్ల తల్లిదండ్రులకు హెచ్చరించిన ట్రాఫిక్ సిఐ విశ్వనాథ రెడ్డి



రాయల్ జర్నలిజం, రాయచోటి, నవంబర్ 19: రాయచోటి పట్టణంలో ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి పలు ప్రాంతాలలో తన సిబ్బందితో వాహనాల తనిఖీలను నిర్వహించారు.ఈ తనిఖీలలో వాహన సంబంధిత పత్రాలు లేనివారికి జరిమానా విధించారు.అలాగే తనిఖీలలో ఆశ్చర్యాన్ని కలిగించే విధంగా రోజు రోజుకు అధికంగా మైనర్లు పోలీసులకు పట్టుబడుతున్నారని తెలిపారు.ఇలా తనిఖీలలో పట్టుబడిన పిల్లల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ...అవగాహన లేకుండా మైనర్లు వాహనాలు నడపటం వలన ప్రమాదాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు మైనర్ లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదని హెచ్చరించారు.

# లక్ష్మమ్మ ఆచూకీ కోసం వెతుకుతున్న కుటుంబ సభ్యులు



రామసముద్రం. నవంబర్ 19 రాయల్ జర్నలిజం.లక్ష్మమ్మ మహిళా కు మాటల ఈడిగపల్లి తమ ఇంటి నుంచి రామసముద్రం వనగానపల్లెలో తమ బంధువులు ఇంటికి గత బుధవారం సాయంత్రం వచ్చింది అప్పటినుంచి కనపడలేదని కుటుంబ సభ్యులు రామసముద్రం మండల వ్యాప్తంగా ప్రతిరోజు వెతుకుతున్నారు. ఆమె ఆచూకీ ఎవరికైనా తెలిసినచో మాకు తెలపాలని కోరారు. 7816074557.9441135259నీ నెంబర్ కి తెలియజేయాలని తెలిపారు.

# మానవత్వం చాటుకున్న వెటర్నరీ అసిస్టెంట్ రమేష్



రామసముద్రం. నవంబర్ 19 రాయల్ జర్నలిజం. మండలంలోని ఉలపాడు పంచాయతీ ఉలపాడు గ్రామం నందు మంగళవారం నారాయణరెడ్డి తన పొలం వద్ద వ్యవసాయం చేసుకుంటుండగా డేగ బారిన పడ్డ ఓ నెమలి పిల్ల తీవ్రంగా గాయపట్టడంతో అతను ఉలపాడు సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ రమేష్ కి సమాచారం అందించారు. వెంటనే రమేష్ స్పందించి ఆ నెమలి పిల్లకు కాలికి గాయానికి కట్టు గట్టి మందులు వేసి సమీప పొదల్లో వదిలిపెట్టాడు అది చూసిన ప్రజలు రైతులు రమేష్ ను అభినందించారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పెచ్చు మీరు పోతున్న భూకబ్జాలు

రాయల్ జర్నలిజం (రాయచోటి )నవంబర్ 19:- జిల్లాలో పెచ్చు మీరు పోతున్న భూకబ్జాలను అడ్డుకునేందుకు గతంలో రీసర్వే పేరుతో కమిటీలు ఏర్పాటు చేసి అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం పరిధిలోని అన్ని గ్రామాల రెవిన్యూ పంట పొలాలలో అంతులేకుండా జరుగుతున్న భూ ఆక్రమణ అడ్డుకట్ట వేసేందుకు రెవెన్యూ అధికారులతో రీసర్వే చేశారు. ఈ గ్రామ పొలాలకు సంబంధించి రికార్డులను రీసర్వే కోసం అధికారులు వీఆర్వోలను, సర్వేలను, వీఆర్ఏలను టీంలుగా విభజించి సర్వే సిద్ధం చేశారు. ప్రతి సర్వే నెంబర్ తనిఖీ చేసి ఎవరు పొలంలో ఉన్నారు, ఎవరు ఆక్రమంలో ఉన్నారు, ప్రభుత్వ భూమి ఎంత,పట్టా భూమి ఎంత మేరకు ఉంది, ఎవరు ఆ దినంలో ఉంటుంది, వంక, వాగు మరియు కుంటలు, పరంపోగుభూములు ఎంత మెరుగు ఉన్నవి, దేవాదాయ భూములు ఎన్ని, గ్రామపంచాయతీకి సంబంధించిన భూములను, అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయని వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు నివేదించారు. రీసర్వే తర్వాత భూ అక్రములపై నెగ్గు తేల్చాల్సిన ప్రభుత్వ అధికారులు..... ప్రభుత్వాలు మారడంతో పలు రకాల కారణాలు చెప్పి ఈతతంగాన్ని అట ఎక్కించేశారు.

**అక్రమాలకు కేరాఫ్ నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ**

జగనన్న కాలనీ నిర్మాణానికి సేకరించిన భూముల్లో అవినీతి రాబంధువులు చొరబడ్డారు. భూములు ఇచ్చిన రైతులకు కాలనీ ఏర్పాటు అవసరం తిరిగి కొంతమేర రైతులకు భూమిని ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్మాణ సమయంలో చేసిన ఒప్పందాలను కొందరు రాజకీయ ధన బలం కలిగిన నాయకులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. పంపిణీ జాబితాలో బినామీ పేర్లు చోటు చేసుకున్నాయి. ఇక్కడ సాగు చేసుకుంటున్నటువంటి రైతులకు ఎకరాకు 20 సెంట్లు చొప్పున తిరిగి ఇచ్చే విధంగా గతంలో అధికారులు వాగ్దానం చేశారు. ఇదే అదునుగా భావించిన రాజకీయ ధనబలం కలిగిన కొంతమంది స్థానికులు రెవిన్యూ శాఖ అధికారులతో జతకట్టి జాబితా సిద్ధం చేసే సమయంలోనే బినామీలు,అనర్హులతో పాటు స్థానికంగా నివాసం లేని వారి పేర్లను సైతం జాబితాలో చోటు చేసుకొనుటకు అధికారులపై ఒత్తిడి తెచ్చినట్టు ఆరోపణ..... ఫలితంగా నిర్వాసితుల ముసుగులో ధన బలం కలిగిన వారు అధికారులకు ఆశచూపి అక్రమంగా భూములు ఆ చేశారని స్థానికులు ఆరోపించారు. విలువైన ప్రభుత్వ స్థలాలను అధికార యంత్రాంగం వీరి స్వలాభాల కోసం గుడి బడి మరియు ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా అక్రమార్కులకు అప్పజెప్పడం సత్వర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇదే గ్రామంలో ఒకే కుటుంబంలో తండ్రి కుమారులు, అత్తా కోడలు ,అన్నదమ్ముల పేర్లు జాబితాలో చోటు చేసుకున్నట్టు బలంగా ఆరోపణలు ఉన్నాయి.భూ కబ్జాలకు చిరునామాగా నారాయణరెడ్డిపల్లి నిలిచిందని, రాజకీయ ధన,కండబలం కలిగిన వారి చేతుల్లో ఇక్కడ భూములు ఉన్నాయని పేదలకు సెంటు భూమి దక్కేలా లేదని వ్యవసాయ మరియు పేద కార్మిక సభ్యులు తెలియజేశారు. భూ కబ్జాలపై సమగ్ర విచారణ జరపాలని గ్రామ రైతులు కోరారు.నారాయణరెడ్డిపల్లి గ్రామ పొలంలో 297 సర్వే నెంబర్లు 376.81 ఎకరాలుగా ఉన్న ఈ పొలాన్ని గత ప్రభుత్వ అవసరాల నిమిత్తం జగనన్న కాలనీ కోసం సేకరించి ?7,000 ప్రజలకు ఇళ్లను రాయచోటి మున్సిపాలిటీ ప్రాంత నిరుపేదలకు పంచడం జరిగింది. అందులో కూడా ఎమ్మార్వో జారీ చేసి పట్టాలు లేకుండా హౌసింగ్ అవినీతి అధికారుల ప్రమేయంతో కనీసం వందల సంఖ్యలో ప్లాట్లు దొడ్డి దారిన (ఇన్ ఎలిజిబుల్ దారులకు)అక్రమ దారులకు అప్పచెప్పినట్టు భారీ అవినీతి ఆరోపణలో ఉన్నాయి. ఇక్కడ కనీసం 20 నుంచి 30% ఉద్యోగస్తులు మరియు బినామీల పేరుతో పట్టాలి ఇచ్చినట్టు గతంలో అనేక పత్రికల్లో కథనాలను చూశాము. జిల్లాలోని అతిపెద్ద లేఔట్ కావడంతో ఇక్కడ భూములకు గిరాకి పెరగడంతో కాలనీ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములు 261 సర్వేనెంబర్ లో ప్రతి హరిజనవాడకు ఒక స్మశాన వాటిక పేరుతో ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాలలో ఉన్నటువంటి స్మశాన వాటిక మరియు 1972 ఎల్ పి యం సర్వే నెంబర్ 0.65 సెంట్లు స్మశాన వాటికలను, ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఏకంగా ఊర్లే నిర్మించుకున్నట్టు సమాచారం,261ఈ సర్వే నెంబర్ పై గతంలో పనిచేసిన ఎమ్మార్వో మరియు ఆర్ ఐ సందర్శించి తన సిబ్బందితో నిలువరించే ప్రయత్నం చేసినా.... రాజకీయ ఒత్తిళ్లతో వీరికి అందాల్సిన పైసలు ముట్టడంతో సైలెంట్ అయిపోయారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే సర్వే (261)నంబర్ల కొంత భూమిని రియల్ ఎస్టేట్ దారులు ఫ్లాట్లకు విభజించి అమ్ముకుంటున్న వారిని బెదిరించి వారి నుంచి అసైన్మెంట్లో పట్టాలిస్తామని భారీ వసూలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. కబ్జాదారులు మరియు లబ్ధి పొందిన అధికారులు ఏమో.....మూడు పూలు ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నట్టు.....కొనుగోలు చేసిన నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం.ఇదే గ్రామ పొలంలో జగనన్న కాలనీ లబ్ధిదారుల అవసర నిమిత్తం 1972 ఎల్పిఎం నెంబర్ లో 65 సెంట్ల భూమిని స్మశాన వాటిక కేటాయించగా సదరు భూమిలో స్థానికులు దౌర్జన్యంగా మామిడి మొక్కలు నాటినట్టు జగనన్న కాలనీవాసులు తెలిపారు. జగనన్న కాలనీ బ్లాక్ నెంబర్ 10 భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 20 సెంట్లు లెక్కన భూమిని కేటాయించడం జరిగింది. సదరు భూమిని స్థానిక ధనబలం,రాజకీయబలం కలిగిన కొంతమంది ఆ భూమిలో మొక్కలు నాటుకొని పట్టాదారులను భూమిలోనికి రానివ్వకుండా అడ్డుకుంటున్నాడని పట్టాదారులు తెలియజేశారు. ఇలా ప్రతి సర్వే నెంబర్ పై ప్రభుత్వం దగ్గర పక్కా లెక్కలు ఉన్నప్పటికీ ధన దాహంతో వీరిమీద చర్యలకు ఉపక్రమించినట్టు సమాచారం.

గతంలో భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన పట్టాలలోను అవినీతికి పాల్పడినట్టు రైతులు ఆరోపించారు. అవి వివరాలను పరిశీలించిన మొదటి విడత గా 100 మంది రైతులకు గాను 24 ఎకరాలను అసైన్మెంట్ చేశారని...రెండో విడతగా 50 మంది పైచిలుక రైతులకు 16 ఎకరాలు... మొత్తంగా 40ఎకరాలను అసైన్మెంట్ చేసి రైతులకు ఇచ్చినట్టు అధికారుల లెక్కలు తెలుపుతున్నాయి. నిజానికి ఇక్కడ అంత సాగు భూమి లేదని స్థానికుల సమాచారం.ఇందులోనూ గతంలో పనిచేసిన ఎమ్మార్వో గారు స్థానికంగా పనిచేస్తున్న వీఆర్వోలను కాదని ఇన్చార్జిలు నియమించుకొని భారీగా వసూలు చేసినట్టు ధన బలం చూపిన వారికి ధనికులకు ఎక్కువ మొత్తంలో 20 నుంచి 1 ఎకరా వరకు పెద్ద మొత్తంలో భూమిని ధారధక్తం చేశారని కార్మికులు పేదలకు ఐదు నుంచి పది సెంట్లు లోపు రైతులకు కేటాయించారని పేదరైతులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.... 370 ఎకరాలు పైచిలుకు ఉన్న ఈ ప్రభుత్వ భూమి పూర్వం నుంచి తిరుమల రాయుడు గుట్టపై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవుడు భూమిక స్థానికులు భావించేవారు. ప్రస్తుతం ఈ భూమి 80% కొండ ప్రాంతం సంబంధించినది. అలాంటి ప్రాంతంలో అసైన్మెంట్ పేరుతో స్థానికులకు కాకుండా స్థానికేతర్లకు భారీ మొత్తంలో ముడుపులు తీసుకొని పట్టాలు అప్ప చెప్పారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాజకీయ అండలతో జరుగుతున్న వీటిపై సమగ్ర విచారణ జరిపి...ఏ రాజకీయ పార్టీలో ఉన్నా వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

గతంలో రాష్ట్ర ప్రభుత్వం మా దగ్గర రెడ్ బుక్కు ఉంది ఎవరిని వదలము అందరిపై చర్యలు తీసుకుంటామని చెప్పడమే తప్పితే ఆచరణలో అసలు ఆ రెడ్ బుక్కులో పేజీలు మిగిలి ఉన్నాయా..! చినిగిపోయాయా..! లేక మర్చిపోయారా...! అనే అనుమానాలు స్థానిక ప్రజానీకానికి తలెత్తుతున్నాయని రెడ్డబుక్కుల్లో పేజీలు మార్చవద్దు.... చించవద్దు... పేదలకు న్యాయం జరిగే విధంగా ఏ రాజకీయ పార్టీ నాయకులు ఉన్నా అనుబంధాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నా వారిపై సమగ్ర విచార జరిపి బినామీలు మరియు అన్యాక్రాంతంగా పట్టాలు పొందిన రాజకీయ, ఉద్యోగుల అసైన్మెంట్ పట్టాలను రద్దుపరిచి స్థానిక పేదలకు ప్రభుత్వం కేటాయించిన భూములు త్వరగా కొలిపించి అన్యాక్రాంతమైన ఆక్రమణదారుల నుంచి మా భూములను మాకు అప్పజెప్పాలని స్థానిక పేద రైతులు కోరుచున్నారు.లివివరణలిప్రస్తుత సంబేపల్లి తాసిల్దార్ వెంకటేశ్వర్లు వివరణ అడగగా కబ్జా చేసిన 261 సర్వేనెంబర్ మరియు 1972 ఎల్పిఎం స్మశాన వాటిక లను మరియు కుంటలను ఆక్రమణ నుంచి తక్షణం తొలగించి రక్షిస్తామని హామి ఇచ్చారు.

# సమాచార హక్కు చట్టం పై అవగాహన

రాయల్ జర్నలిజం (కాకుమాను): మండల కేంద్రం కాకుమాను గ్రామంలో మంగళవారం సమాచార హక్కు చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించటం జరిగినది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొన్నూరు ఏడిఏ రామకోటీశ్వరి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కేంద్ర ప్రభుత్వం ద్వారా 2005 సంవత్సరం నుంచి అమలులోకి వచ్చినట్లు తెలియజేశారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వం నుండి జరుగుతున్న ప్రతి కార్యక్రమము యొక్క వివరాలు మరియు ప్రభుత్వ కార్యాలయం కు సంబంధించి ఏ సమాచారం అయినా పౌరులు పొందవచ్చని తెలియజేశారు. ఈ సమాచార హక్కు చట్టం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియమించబడినటువంటి కమీషనర్ల ద్వారా పర్యవేక్షించబడుతుందని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి కె కిరణ్మయి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారం 30 రోజులలోపు సంబంధిత అధికారులు అందించవలసిన అవసరం ఉన్నదని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం లోనూ ఆ కార్యాలయానికి సంబంధించిన ఉద్యోగుల వివరాలు మరియు ఆ కార్యాలయం ద్వారా అందించే పథకాలు మొదలైన వాటితో కూడిన సమాచారం ఉండే వివరాలు 4.1(b) ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. సంబంధిత అధికారులు 30 రోజుల లోపు సమాచారం అందించలేకపోయినట్లైతే అప్పిలేట్ అధికారి అప్పిలేట్ అథారిటీకి ఫిర్యాదు చేయటం ద్వారా సరియైన సమాచారంను పౌరులు పొందవచ్చని తెలియజేశారు. కాకుమాను



మండల తహశీల్దార్ బి వెంకటస్వామి మాట్లాడుతూ అందరూ ఈ సమాచార హక్కు చట్టం ను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు.ఈ కార్యక్రమం లో వి ఎ ఎ శ్వేత క్రిష్ణప్రియ, అంజలి మరియు ఆ గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# రాష్ట్రపతి జోక్యంతోనే మణిపుర్‌లో మళ్లీ శాంతి: మల్లికార్జున ఖర్గే

(మొదటి పేజీ తరువాయి)

మణిపుర్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఫిర్యాదు చేశారు. ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేందుకు వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మణిపుర్‌లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల కారణంగా ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. లక్షలాది మంది రోడ్డున పడ్డారన్నారు. కేవలం రాష్ట్రపతి జోక్యం చేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, మళ్లీ మణిపుర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించగలుగుతారని లేఖలో పేర్కొన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పునరుద్ధరించడంలో సీఎం బీరేన్ సింగ్ విఫలమయ్యారని పౌరహక్కుల నేత, మణిపుర్ ఉక్కు మహిళ ఇరోమ్ షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు బాధ్యత వహిస్తూ.. వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని, ఇక్కడ సమస్యల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు.మరోవైపు కేంద్రం తీరును కూడా ఆమె తప్పుబట్టారు. మూడో సారి ఎన్నికైన తర్వాత ప్రధాని మోదీ అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటిస్తున్నారని, కానీ, మణిపుర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని.. అన్ని రాష్ట్రాలను సమాన దృష్టితో చూడాలన్నారు. మోదీ జోక్యం చేసుకుంటేనే మణిపుర్ సంక్షోభానికి పరిష్కారం లభిస్తుందని చెప్పారు.

# రైతులకు మినుము విత్తనాలు మినీ కిట్ల పంపిణీ



రాయల్ జర్నలిజం (కాకుమాను) మండల కేంద్రం కాకుమాను, గరికపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె కిరణ్మయి వరి పంట పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు,ఇప్పుడు ఉన్న వాతావరణ పరిస్థితులకు అగ్గి తెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉన్నదని రైతులకు తెలియజేశారు. ఈ అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ లీటరు నీటికి రెండు గ్రాములు కలిపి ఒక ఎకరానికి 200 లీటర్ల ద్రావణంను పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. తదనంతరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ప్రభుత్వం వారు కొనుగోలు చేసే ధాన్యం యొక్క విధివిధానాల గురించి రైతులకు వివరించారు. తదనంతరం మినుము మినీ కిట్లు విబిఎన్ 8 రకం 100% రాయితీపై రైతులకు అందించడం జరిగినది మరియు సబ్సిడీపై వచ్చిన శనగ విత్తనాలను కూడా రైతులకు అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పొన్నూరు ఏడిఏ రామకోటేశ్వరి, డి ఆర్ సి ఏడిఏ సునీత , వి ఎ ఎ శ్వేతా కృష్ణప్రియ , అంజలి ,హస్లి రత్న లు మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# ప్రజల డబ్బుతో విలాసాలను ఎవరూ అంగీకరించరు: మంత్రి కందుల దుర్గేశ్

(మొదటి పేజీ తరువాయి)

గదుల హరిత రిసార్ట్స్‌ను కూలగొట్టి ప్యాలెస్‌లు నిర్మించారని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు.ఉన్నవాటి కంటే అద్భుతమైన రిసార్ట్స్ కడతామని చెప్పి.. చివరికి సీఎం నివాసం కోసమని తెలిపారని వివరించారు. శాసన మండలిలో రుషికొండ ప్యాలెస్‌పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రజల డబ్బుతో ఇలాంటి విలాసాలు చేస్తామంటే ఎవరూ అంగీకరించరన్నారు.మరో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్యాలెస్‌ల నిర్మాణ సమయంలో ఎవర్నీ ఆ దరిదాపులకు కూడా రానీయలేదని గుర్తుచేశారు. కళ్ల ముందు ఇంత డబ్బు దోపిడీ జరిగితే ఊరుకోవాలా?అని నిలదీశారు. అందరినీ తీసుకెళ్లి రుషికొండ నిర్మాణాలు చూపిస్తే ఇంకెవరూ ఇలా మాట్లాడరన్నారు. అంతకుముందు మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రుషికొండ నిర్మాణాల్లో అవకతవకలు జరిగితే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

# బొలెరో వాహనం మోటార్ సైకిల్ ఢీ వ్యక్తి కి గాయాలు



రామసముద్రం నవంబర్ 19, రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలం కాప్పల్లి గ్రామ పంచాయతీ నారేవారిపల్లి కి చెందిన రామచంద్ర మరియి అతని భార్య మునెమ్మ ద్విచక్ర వాహనం లో వెళుతుండగా ఎదురగా వస్తున్న బొలెరో వాహనం అతి వేగంతో వచ్చి ఢీ కొనడం వలన తీవ్ర గయాలాయ్యాయి. సదరు సదరు పిర్యాదు పై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన.. తహసీల్దార్ వెంకటస్వామి



రాయల్ జర్నలిజం (కాకుమాను): మండల కేంద్రం కాకుమాను గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ని మండల తహసిల్దార్ బి. వెంకటస్వామి మంగళవారం తనిఖీ చేసి అధికారులు, రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలోని సిబ్బంది అయిన టెక్నికల్ అసిస్టెంట్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో మాట్లాడుతూ ధాన్యం అమ్ముకోదలిచిన రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో సేవలు అందించాలని తెలియజేశారు . కాకుమాను మండలంలోని వరి పండించే అన్ని గ్రామాలలోని రైతుసేవ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఉన్నారనీ ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకోదల్చిన రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి 17 % లోపు తేమ ఉండేటట్లు చూసుకోవాలని తెలియచేశారు. సాధారణ రకము (కామన్) క్వింటా 2300/- రూ , 75 కేజీలకు గాను 1725 రూపాయలు మరియు గ్రేడ్ 'ఎ 'రకము క్వింటా 2320/- , 75 కేజీలకు 1740 రూపాయలు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది అని రైతులకు తెలియజేశారు.ఒకవేళ రైతు గోన సంచులు కానీ హమాలీలు కానీ మరియు రవాణా కానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం లెక్కల ప్రకారం ఆ పైకం నేరుగా రైతుల ఖాతాలోకి దాన్యం సొమ్ముతో సహా చెల్లించబడుతుంది అని తెలియజేసి ఉన్నారు .ఈ కార్యక్రమంలో పొన్నూరు సబ్ డివిజన్ ఏడిఏ వి రామకోటేశ్వరి, డి .ఆర్ .సి . ఏడిఏ సునీత ,మండల వ్యవసాయ అధికారి కే కిరణ్మయి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పి శ్వేతా కృష్ణప్రియ , సిహెచ్ అంజలి, డి షణ్ముఖ క్షేత్రపాలి మరియు రైతులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కాలుష్యం ఎఫెక్ట్.. వర్చువల్‌గా జడ్జీల వాదనలు: సీజేఐ

(మొదటి పేజీ తరువాయి)

దిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతున్నందున వీలైతే జడ్జీలు వర్చువల్ గా వాదనలు వినిపించాలని సూచించినట్లు వెల్లడించారు. కాలుష్య అంశం చేయి దాటిపోయిందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టులో ఆందోళన వ్యక్తం చేశారు.జీఆర్‌పీఏ-4 పరిమితులను పరిగణనలోకి తీసుకొని దిల్లీలోని కోర్టులు పూర్తిగా వర్చువల్ విధానాన్ని అనుసరించాలని సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, గోపాల్ శంకరనారాయణన్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థించారు. దీంతో ఏ కేసులైనా సరే లాయర్లు వర్చువల్ మోడ్‌లో పాల్గొని తమ వాదనలు వినిపించొచ్చని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పేర్కొన్నారు.దిల్లీలో వాయుకాలుష్యం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రజలు తీవ్రమైన కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. మంగళవారం సగటు గాలి నాణ్యతా సూచీ 494కు పడిపోయింది. చాలా ప్రాంతాల్లో ఇది 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీనివల్ల ఇప్పటికే పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాయు కాలుష్యంపై తాజాగా విచారణ జరిపిన సుప్రీం దిల్లీ ప్రభుత్వంపై మండిపడింది. రోజురోజుకు వాయు నాణ్యత క్షీణిస్తున్నా అధికారులు అలసత్వం ప్రదర్శించడం వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తంచేసింది. కాగా కాలుష్యం నేపథ్యంలో ఇప్పటికే ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు.

# అమెరికా వర్సిటీల్లో మనోళ్ల హవా




దిల్లీ: అమెరికాలోని అంతర్జాతీయ విద్యార్థుల్లో తొలిసారిగా భారత్ అగ్రస్థానంలో నిలిచింది.అక్కడున్న విదేశీ విద్యార్థుల్లో ఎన్నో ఏళ్లుగా ప్రథమ స్థానంలో ఉన్న చైనాను మన దేశం వెనక్కి నెట్టింది. గత విద్యా సంవత్సరం(2023-24) నాటికి 3.30 లక్షల మంది విద్యార్థులతో భారత్ తొలిస్థానంలో నిలిచింది. చైనా విద్యార్థుల సంఖ్య 2,77,398 మాత్రమే. అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థులు 11.26 లక్షల మంది ఉండగా.. వారిలో 29 శాతం మంది మనవాళ్లే. యూఎస్‌ఏకు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రూపొందించిన ఓపెన్ డోర్స్ రిపోర్ట్-2024ను దిల్లీలో సోమవారం భారత్‌లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి విడుదల చేశారు. అమెరికాలో చదువుకోవడానికి ఎక్కువ మంది విద్యార్థులను పంపించే దేశాల్లో భారత్ మొదటి స్థానంలో నిలిచిందని నివేదిక వెల్లడించింది. భారత్, చైనా తర్వాత జాబితాలో దక్షిణకొరియా, కెనడా, తైవాన్ దేశాలు ఉన్నాయి.అమెరికా వెళ్లే భారత పట్టభద్రుల సంఖ్య(పీజీ చదువు) అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 19 శాతం పెరిగి 1,96,567కు, అండర్ గ్రాడ్యుయేట్ల సంఖ్య 13 శాతం పెరిగి 36,053కు చేరుకుంది.చదువు పూర్తయిన తర్వాత తాత్కాలికంగా ఉద్యోగాలు చేసుకునేందుకు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) ఇస్తారు. ఆ శిక్షణ కోసం నమోదు చేసుకున్న భారతీయ విద్యార్థుల సంఖ్య 41 శాతం ఎగబాకి 97,556కు చేరుకుంది.అమెరికా నుంచి భారత్‌కు వచ్చే విద్యార్థుల సంఖ్యా పెరుగుతోంది. అంతకు ముందు సంవత్సరం 336 మందిరాగా ఈసారి ఆ సంఖ్య 1,355కు చేరుకుంది.

# మధుమేహాన్ని నమిలేయండి!



అమరావతి : రోజూ తింటూనే ఉంటాం. కానీ ఎలా నములుతున్నామో ఎప్పుడైనా గమనించారా? ఆహారాన్ని నమిలే తీరు ఆరోగ్యం మీద గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఇది అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యల ముప్పు తగ్గటానికి తోడ్పడుతుంది.అంతేకాదు.. రక్తంలో గ్లూకోజు మోతాదులు తగ్గటానికీ దోహదం చేస్తుంది. ఆశ్చర్యంగా అనిపించినా ఆహారాన్ని బాగా నమలటానికీ మధుమేహం వంటి జీవక్రియ జబ్బుల ముప్పు తగ్గటానికీ సంబంధం ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.ఆహారాన్ని బాగా నమిలి తినేవారిలో మూడు నెలల గ్లూకోజు మోతాదుల సగటు (హెచ్‌బీఏ1సీ) 7.48 శాతంగా ఉండగా.. అంతగా నమలని వారిలో 9.42 శాతం ఉంటున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ బఫెలో పరిశోధకుల అధ్యయనంలో తేలింది. అంటే సుమారు 2% ఎక్కువగా ఉంటోందన్నమాట. మధుమేహం గలవారిలో హెచ్‌బీఏ1సీ మోతాదులు ఒక శాతం పెరిగితే గుండెజబ్బుల ముప్పు 40% పెరుగుతుండటం గమనార్హం. గ్లూకోజు మోతాదులు దీర్ఘకాలంగా ఎక్కువగా ఉంటుంటే కిడ్నీలు, కళ్లు, నాడులు దెబ్బతినే ప్రమాదమూ ఉంది. పుండ్లు పడితే త్వరగా మానవు కూడా. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని చూస్తే ఆహారాన్ని పూర్తిగా నమిలి తినటం ఎంత ముఖ్యమో అర్థమవుతుంది. మందులు వేసుకోవటంతో పాటు ఈ చిన్న జాగ్రత్తను పాటిస్తే చాలా ప్రయోజనం చేకూరుతుంది.

**నమిలినప్పుడు ఏమవుతుంది?**

ఆహారాన్ని నమలటంతోనే జీర్ణక్రియ మొదలవుతుంది. నమలటం వల్ల ఆహారం చిన్న చిన్న ముక్కలుగా మారుతుంది. అదే సమయంలో లాలాజలం ఉత్పత్తి ప్రక్రియ ప్రేరేపితమవుతుంది. దీనిలోని ఎంజైమ్‌లు సైతం సమర్థంగా పనిచేస్తాయి. ఫలితంగా ఆహారం తేలికగా జీర్ణమవుతుంది. శరీరం పోషకాలను బాగా సంగ్రహించుకుంటుంది. పీచు వంటి పోషకాలు గ్లూకోజు మోతాదులు తగ్గటంలో కీలక పాత్ర పోషిస్తాయి. రక్తంలో గ్లూకోజు త్వరగా కలవకుండా పీచు నిలువరిస్తుంది. పిండి పదార్థాలు త్వరగా విచ్ఛిన్నం కావటం వల్ల ఉన్నట్టుండి రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరగటమూ తగ్గుతుంది. ఇది మధుమేహులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు.. నమలటం వల్ల పేగుల్లో ప్రతిచర్యలు ఉత్తేజితమవుతాయి కూడా. వీటి ఫలితంగా ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇవన్నీ మధుమేహం గలవారికి మేలు చేసేవే.గబగబా తినేవారికి ఇన్సులిన్ నిరోధకత తలెత్తే అవకాశం ఎక్కువని మరో అధ్యయనంలో బయటపడింది. ఇన్సులిన్ నిరోధకత మధుమేహానికి బీజం వేస్తుంది. ఇందులో ఇన్సులిన్‌కు కణాలు సరిగా స్పందించవు. దీంతో గ్లూకోజు కణాల్లోకి చొచ్చుకుపోదు. అప్పుడు రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరుగుతాయి. ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తింటే గ్లూకోజు మోతాదులు నియంత్రణలో ఉంటాయి. ఇన్సులిన్‌కు కణాలు స్పందించే తీరు మెరుగవుతుంది.ఆహారాన్ని నెమ్మదిగా, నములుతూ తినేవారిలో అమైనో ఆమ్లాల వంటి పోషకాలు విడుదలవుతున్నట్టూ చైనాలోని హర్బిన్ మెడికల్ యూనివర్సిటీ అధ్యయనంలో తేలింది. శరీరం సక్రమంగా పనిచేయటంలో అమైనో ఆమ్లాలు కీలక పాత్ర పోషిస్తాయి. మొత్తంగా ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడతాయి.

**కడుపు నిండిన భావన**

జీర్ణాశయం, చిన్నపేగుల నుంచి విడుదలయ్యే ఘ్రెలిన్ అనే హార్మోన్ ఆకలిని ప్రేరేపిస్తుంది. ఒక్కో ముద్దను 40 సార్లు నమిలి తినేవారిలో దీని మోతాదులు తక్కువగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అంటే ఆకలి తగ్గుతుందన్నమాట. అంతేకాదు.. కడుపు నిండిందని మెదడుకు సమాచారాన్ని చేరవేసే హార్మోన్లూ ఎక్కువగా ఉంటున్నాయి. ఆహారాన్ని బాగా నమిలితే అతిగా తినకుండా చూసుకోవచ్చని ఇవి సూచిస్తు న్నాయి. దీంతో రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరగటమూ తగ్గుతుంది. అలాగే బరువు తగ్గటానికీ తోడ్పడుతుంది.నెమ్మదిగా నములుతూ తింటుంటే భోజనం చేస్తున్న భావన కూడా మెరగవుతుంది. ఆయా పదార్థాల తీరు, రుచులను బాగా ఆస్వాదించొచ్చు. మనసు పెట్టి, ఒక్కో ముద్దను ఆస్వాదిస్తూ తింటుంటే మంచి సంతృప్తి కలుగుతుంది. అనంతరం అనారోగ్యకర పదార్థాల మీదికి మనసు మళ్లటం తగ్గుతుంది. ఇదీ బరువు నియంత్రణలో ఉండటానికి తోడ్పడుతుంది. మధుమేహం ముప్పు పెరగటానికి, తీవ్రం కావటానికి అధిక బరువు, ఊబకాయం ఆజ్యం పోస్తాయన్న సంగతి తెలిసిందే.

**బాగా నమలటం ఎలా?**

నమలటం గురించి కొత్తగా తెలుసుకోవాల్సిందేముంది? అని అనుకోవద్దు. తెలిసిన విషయమే అయినా చాలాసార్లు విస్మరిస్తుంటాం. సమయం లేదనో, ఆకలి వేస్తుందనో గబగబా తినటం చూసేదే. కాబట్టి కాస్త శ్రద్ధ పెట్టటం మంచిది. చిన్న చిన్న ముద్దలు నోట్లో పెట్టుకొని, నెమ్మదిగా నమలాలి. దీంతో ఆహారం లాలాజలంతో బాగా కలుస్తుంది. ఒక్కో ముద్దను కనీసం30సార్లు నమలిన తర్వాతే మింగటంఅలవాటు చేసుకోవాలి.

# దిల్లీ ఇంకా దేశ రాజధానిగా కొనసాగాలా..?: శశిథరూర్ పోస్ట్ వైరల్



దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతోంది. దీనికితోడు పొగమంచు కప్పేయడంతో గాలి నాణ్యతా సూచీ అత్యంత తీవ్రస్థాయికి పడిపోయింది.దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో దిల్లీ దేశ రాజధానిగా కొనసాగాల్సి ఉందా అని ప్రశ్నించారు.కాలుష్య నగరాల జాబితా గణాంకాలకు సంబంధించి ఓ టేబుల్‌ను పోస్ట్ చేసిన థరూర్.. “ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా దిల్లీ మారింది. ఇక్కడ ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. రెండో అత్యంత కాలుష్య నగరం ఢాకా (బంగ్లాదేశ్ రాజధాని)తో పోలిస్తే దిల్లీలో ప్రమాద స్థాయి 5 రెట్లు ఎక్కువగానే ఉంది. ఇలాంటి విపత్కర పరిస్థితిని కొన్నేళ్లుగా చూస్తున్నా, కేంద్రం మాత్రం దీని గురించి పట్టించుకోవట్లేదు. నవంబరు నుంచి జనవరి మధ్య ఈ నగరం నివాసయోగ్యంగానే ఉండట్లేదు. మిగతా సమయాల్లోనూ అంతంతమాత్రంగానే జీవనం సాగించగలం. ఇలాంటి పరిణామాల మధ్య దిల్లీని ఇంకా దేశ రాజధానిగా కొనసాగించాలా?” అని రాసుకొచ్చారు.

**500 మార్క్ దాటిన ఏక్యూఐ సూచీ**

మరోవైపు, దిల్లీ నగరాన్ని మంగళవారం కూడా పొగమంచు కమ్మేసింది. దీంతో సగటు గాలి నాణ్యతా సూచీ 494కు పడిపోయింది. చాలా ప్రాంతాల్లో ఇది 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో వరుసగా రెండోరోజు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ఆలస్యంగా నడుస్తుండగా మరికొన్ని రద్దయ్యాయి. ప్రయాణికులు తమ ప్రయాణాలకు అదనపు సమయం కేటాయించుకోవాలని ఎయిర్‌లైన్లు అడ్వైజరీ జారీ చేస్తున్నాయి.దిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టడంలో అలసత్వంపై దిల్లీ సర్కారును ధర్మాసనం నిలదీసింది. తమకు చెప్పకుండా ఆంక్షలు సడలించొద్దని ఆదేశించింది. ప్రస్తుతం దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో జీఆర్ఏపీ-4 లెవల్ ఆంక్షలు కొనసాగుతున్నాయి.

# ఎట్టకేలకు దక్షిణాదికి గుర్తింపు.. తెర వెనుక చంద్రబాబు, పవన్



అమరావతి : కేంద్రం విషయంలో చంద్రబాబులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. గతం మాదిరిగా ఆయన వ్యవహరించడం లేదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎన్డీఏలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి.ఆపై ఆ పార్టీ మద్దతు కీలకము కూడా. అ యినా సరే చంద్రబాబు అతిగా వ్యవహరించడం లేదు. కాస్త తగ్గి ముందుకు సాగుతున్నారు. కూటమిలో తాము కీలకం అన్న విషయాన్ని అంతర్గతంగానే ఉంచుకుం టున్నారు. ఎక్కడా మోడీకి గుర్తు చేయడం లేదు. చిన్న హెచ్చరిక చేసేందుకు కూడా సిద్ధపడటం లేదు. మరో కీలక పార్టీ నేత నితీష్ కుమార్ మాత్రం అప్పుడప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ ఉంటారు. కానీ చంద్రబాబు మాత్రం ఎలాంటి పరిస్థితుల్లోనూ ఎన్డీఏ కూటమికి దూరమయ్యేది లేదంటున్నారు. మంచిగా ఉంటూనే రాష్ట్ర ప్రయోజనాలు సింహభాగం పొందాలని చూస్తున్నారు. బెదిరించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉండవని గత అను భవాలను గుర్తు చేస్తున్నారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగు రాష్ట్రాలకు మంచి ప్రాధాన్యం దక్కుతోంది కేంద్రంలో.

**తెలుగు అధికారులకు నో ఛాన్స్**

గతంలో కేంద్ర ప్రభుత్వంలో తెలుగు అధికారులకు పెద్దగా ప్రాధాన్యం ఉండేది కాదు. కానీ ఈసారి తెలుగు అధికారులకు కీలక బాధ్యతలు అప్పగిస్తోంది కేంద్రం. తాజాగా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్గా తెలుగు అధికారి సంజయ్ మూర్తి నియమితులయ్యారు. అయితే అది బ్యూరోక్రసీ వ్యవస్థలో ఆశ్చర్యం రేపుతోంది. సాధారణంగా అయితే ఈ పదవిని బిజెపి పెద్దలు అత్యంత సన్నిహితులకి ఇస్తారు. ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న ముర్ము జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ గా చేశారు. అయినా కాగ్ గా నియమించారు. ఇప్పుడు అదే పదవిలో తెలుగు అధికారిని నియమించారు. ఆయన బ్యాక్ గ్రౌండ్ కాంగ్రెస్ పార్టీతో సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన నియామకం విషయంలో చంద్రబాబు చక్రం తిప్పినట్లు సమాచారం.

**మారిన పరిస్థితులకు అనుగుణంగా**

బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు అవుతోంది. ఆ పార్టీ నేతృత్వంలోని నడుస్తున్న ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చింది. కానీ గత రెండుసార్లు దక్షిణాది రాష్ట్రాలకు పెద్దగా ప్రాధాన్యం దక్కేది కాదు. ఇప్పుడు మాత్రం చంద్రబాబుతో పాటు పవన్ కీలకంగా మారారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రాధా న్యం ఇవ్వాల్సిన అనివార్య పరిస్థితి కేంద్రానిది. అందుకే ఇప్పుడు కేంద్ర నియామకాల్లో సైతం తెలుగు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే గతంలో లేని సంస్కృతిని తేవడం వెనుక చంద్రబాబు కృషి ఉందన్నమాట.

# 1000 రోజుల బీభత్సం.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో నష్టం లెక్కలివీ..!

న్యూఢిల్లీ : రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఐరోపాలో చోటుచేసుకున్న అత్యంత భీకరమైన ఘర్షణ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం .21వ శతాబ్దంలోనే అతి దారుణమైన పోరుగా నిలిచిన ఈ యుద్ధం మంగళవారంతో 1000వ రోజుకు చేరుకుంది. 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై మాస్కో దళాలు చేపట్టిన సైనిక చర్య.. కీవ్‌లో వినాశనానికి దారితీసింది. పరస్పర క్షిపణి దాడులతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది గాయపడ్డారు. ఉక్రెయిన్‌లో పలు నగరాలు ధ్వంసమయ్యాయి. ఎన్నో గ్రామాలు తుడిచిపెట్టుకుపోయాయి. మరి రెండున్నరేళ్లకు పైగా సాగుతున్న ఈ పోరు మిగిల్చిన విషాదం లెక్కలను ఓసారి గుర్తుచేసుకుంటే..!



**వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం..**

యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 80వేల మంది ఉక్రెయిన్ సైనికులు ఈ పోరులో ప్రాణాలొదిలారు. దాదాపు 4 లక్షల మంది గాయపడ్డారు.అటు రష్యా వైపు బలగాల పరిస్థితి ఏంటనే దానిపై స్పష్టమైన సమాచారం లేదు. అయితే, పశ్చిమదేశాల నిఘా వర్గాల అంచనా ప్రకారం.. ఇప్పటివరకు దాదాపు 2 లక్షల మంది మాస్కో సైనికులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.మరో 4 లక్షల మంది వరకు బలగాలు గాయపడినట్లు సమాచారం.ఉక్రెయిన్‌లోని ఐరాస మానవ హక్కుల మిషన్ గణాంకాల ప్రకారం.. ఆగస్టు 31, 2024 నాటికి కీవ్ వైపు కనీసం 11,743 మంది సామాన్యులు యుద్ధంలో మృతి చెందినట్లు అంచనా. మరో 24,600 మంది గాయపడ్డారు.యితే, పౌరుల మరణాల సంఖ్య అంచనాల కంటే చాలా రెట్లు ఎక్కువే ఉండొచ్చని ఉక్రెయిన్ అధికారులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాలు రష్యా అధీనంలో ఉండటంతో అక్కడి బాధితులను తాము గుర్తించలేకపోతున్నామని తెలిపారు.ఇక, ఈ ఏడాది నవంబరు 14 నాటికి 589 మంది ఉక్రెయిన్ చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో జననాల రేటు దారుణంగా తగ్గిపోయింది. రెండున్నరేళ్ల క్రితం ఉన్న రేటుతో పోలిస్తే ఇప్పుడు మూడో వంతుకు పడిపోయింది. ఇక, దాదాపు 40లక్షల మంది పౌరులు ఉన్న ఊరిని వదిలి దేశంలోని మరో ప్రాంతానికి తరలివెళ్లాల్సి వచ్చింది. ఇక 60లక్షల మందికి పైగా పౌరులు ప్రాణభయంతో దేశాన్ని వీడి ఇతర దేశాలకు శరణార్థులుగా వెళ్లారు.ఈ సుదీర్ఘ సంఘర్షణ కారణంగా గతేడాది డిసెంబరు నాటికి ఉక్రెయిన్ 152 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది.దేశంలో హౌసింగ్, రవాణా, వాణిజ్యం, పరిశ్రమలు, విద్యుత్, వ్యవసాయ రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు ప్రపంచ బ్యాంకు, ఐరోపా కమిషన్, ఐరాస అంచనా వేశాయి.ఉక్రెయిన్ పునర్నిర్మాణం, పునరుద్ధరణ కోసం దాదాపు 486 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని ప్రపంచ బ్యాంకు, ఉక్రెయిన్ ప్రభుత్వం గతేడాది డిసెంబరులోనే అంచనా వేసింది. కీవ్ సాధారణ జీడీపీతో పోలిస్తే ఇది దాదాపు మూడు రెట్లు ఎక్కువ కావడం గమనార్హం. రక్షణ రంగం కోసం దాదాపు 53.3 బిలియన్ డాలర్లను వెచ్చించాలని ఇటీవల 2025 బడ్జెట్ అంచనాల్లో ఉక్రెయిన్ పేర్కొంది.రష్యాను ఎదుర్కొనేందుకు ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు భారీగా సైనిక, ఆర్థికసాయాన్ని అందించాయి. ఇప్పటివరకు కీవ్ 100 బిలియన్ డాలర్లకు పైగా సాయాన్ని అందుకున్నట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# వణికిస్తున్న చలి.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు..

హైదరాబాద్ : తెలంగాణలో క్రమంగా చలి తీవ్రత పెరుగుతోంది. పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి పెరుగుతోంది. పలు ప్రాంతాల్లో 12 నుంచి 14 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.రాత్రి పూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉట్నూర్, నార్నూర్, జైనూర్, తిర్యాణి, నేరడిగొండ, పెంబి మండలాల్లోని ఏజెన్సీ గ్రామాల్లో 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయింది.మిగతా జిల్లాల్లో కూడా చలి పెరుగుతోంది. ఇటు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో కూడా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో మూడు రోజులుగా చలిగాలుల తీవ్రత పెరిగింది. రంగారెడ్డి జిల్లా చౌదరిగూడెంలో 12.2 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాబాద్‌లలో 12.6 డిగ్రీలు, మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లిలో 13.8 డిగ్రీలు, కుత్బుల్లాపూర్, శామీర్‌పేటలో 14.4 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మన్నెగూడలో 12.2 డిగ్రీలు, కోట్‌పల్లిలో 12.4, వికారాబాద్‌లో 12.7డిగ్రీల, అత్యల్ప ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి.ఇక రాజధాని హైదరాబాద్ లో కూడా చలి తీవ్రత పెరుగుతోంది. శివారు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతోన్నాయి. పలు ప్రాంతాల్లో 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలి తీవ్రత పెరగడంతో ఉదయం వాకింగ్ వెళ్లే వారి సంఖ్య తగ్గుతోంది.

## శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల



అమరావతి : తిరుమలలో భక్తుల రద్దీ స్వల్పంగా తగ్గింది. సోమవారం నాడు 62,085 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 21,335 మంది తలనీలాలు సమర్పించారు.తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.78 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఒక కంపార్టుమెంట్ మాత్రమే భక్తులతో నిండిపోయింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఎనిమిది నుంచి 10 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్‌లో వేచివున్న భక్తులకు టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల తేదీని టీటీడీ అధికారులు ప్రకటించారు. ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ ఈ నెల 18వ తేదీనాడే విడుదల అయ్యాయి. ఉదయం 10 నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. బుధవారం ఉదయం 10 గంటల వరకు అవి తెరిచి ఉంటాయి.ఈ లోగా భక్తులు తమ పేరు, ఇతర వివరాలను నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. 2025 ఫిబ్రవరిలో శ్రీవారి ఆర్జిత సేవల్లో పాల్గొన దలిచిన భక్తుల కోసం టికెట్లు ఈ నెల 21వ తేదీన ఆన్‌లైన్‌లో విడుదల కానున్నాయి. ఉదయం 10 గంటల నుంచి ఈ కోటా టికెట్లు అందుబాటులో ఉంటాయి.శ్రీవారి కళ్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ వంటి సేవలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటాను 21వ తేదీ నుంచి భక్తులు బుక్ చేసుకోవచ్చు. అలాగే- వర్చువల్ విధానంలో శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరలో పాల్గొనదలిచిన వారి కోసం అదే రోజున మధ్యాహ్నం 3 గంటలకు బుకింగ్ అందుబాటులో ఉంటుంది.తిరుమలలో అంగప్రదక్షిణం చేయదలిచిన భక్తులకు ఉద్దేశించిన ఆన్‌లైన్ టోకెన్లు 23వ తేదీన ఉదయం 10:00 నుంచి అందుబాటులో ఉంటాయి. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల కోటా అదే రోజున మధ్యాహ్నం 3 గంటలకు ఓపెన్ అవుతుంది. తమ రిజిస్టర్డ్ మొబైల్ ఫోన్ నంబర్ ద్వారా భక్తులు వాటిని బుక్ చేసుకోవచ్చు.

## రుషికొండను ఎలా వాడుకుందాం?



అమరావతి : ఏపీలో అత్యంత వివాదాస్పదంగా మారిన విశాఖ రుషికొండ నిర్మాణాల విషయంలో ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.. రుషికొండ నిర్మాణాలపై ఇవాళ ఏపీ అసెంబ్లీలో చర్చ జరగబోతోంది.ఇందులో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రుషికొండను తొలిచి ఈ నిర్మాణాలను ఎలా చేపట్టారు, ఎంత ఖర్చుపెట్టారు, అందులో విలాలవంతమైన సామాగ్రి, వాటిని భవిష్యత్తులో ఎలా వాడుకోవాలన్న దానిపై ప్రభుత్వం చర్చించబోతోంది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పర్యాటకశాఖ విశాఖలోని రుషికొండను తొలిచి భారీ భవనాలను నిర్మించింది. ఇందుకోసం దాదాపు 500 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టింది. రుషికొండపై చేపట్టిన ఈ నిర్మాణాలు పర్యాటక శాఖ అవసరాలకు అని చెప్పి అప్పటి సీఎం జగన్ కోసం నిర్మించారన్న ప్రచారం ఉంది. అయితే అంతలోనే ఎన్నికలు రావడంతో రుషికొండ భవనాలను ఏమీ చేయలేని పరిస్దితుల్లో వైసీపీ సర్కార్ వాటిని అలాగే వదిలేసి వెళ్లిపోయింది.దీంతో అప్పటివరకూ రుషికొండ భవనాలపై విమర్శలు గుప్పించిన ప్రభుత్వ పెద్దలు వరుసగా దీన్ని సందర్శించడం మొదలుపెట్టారు. చివరిగా సీఎం చంద్రబాబు రుషికొండకు వెళ్లి అక్కడి నిర్మాణాలను పరిశీలించారు. ఈ భవనాలను ఏం చేయాలో తెలియడం లేదని చంద్రబాబు చెప్పేశారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఈ భవనాలను ఎలా వాడుకోవాలన్న దానిపై నిర్ణయం తీసుకుంటామని కూడా చెప్పారు. దీనికి అనుగుణంగా ఇవాళ అసెంబ్లీలో రుషికొండపై చర్చ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ చర్చలో సభ్యులు ఇచ్చే సూచనల ఆధారంగా ప్రభుత్వం రుషికొండపై నిర్ణయం తీసుకునే అవకాశముంది.

## వాయుకాలుష్యంతో ఇబ్బందుల్లో హార్ట్ పేషెంట్స్.. సరికొత్త రిపోర్ట్ హైలైట్స్ ఇవే..



న్యూఢిల్లీ : దేశంలో కరోనా తర్వాత గుండెకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. చాలా మంది ఇవి కొవిడ్ సమయంలో తీసుకున్న వ్యాక్సిన్ సైడ్ ఎఫెక్ట్స్ అంటుండగా దానిని పూర్తి స్థాయిలో నిరూపించే సాక్ష్యాలు ఇప్పటి వరకు లభించలేదు.కానీ రోజురోజుకూ పెరిగిపోతున్న కాలుష్యంతో మాత్రం ప్రజలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఊపిరితిత్తుల నుంచి గుండె వరకు అనేక సమస్యలను వాయుకాలుష్యం పెంచేస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా అనేక నగరాల్లో రోజురోజుకూ పెరుగుతున్న వాయుకాలుష్యం తగ్గిపోతున్న గాలి నాణ్యత హృద్రోగులకు ఆరోగ్య ప్రమాదాలను గణనీయంగా పెంచుతున్నట్లు వెల్లడైంది. ఈ రోగుల శరీరాలు కాలుష్యం వల్ల కలిగే మంటను ఎదుర్కోవడానికి కష్టపడుతున్నాయని చికాగోలోని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ 2024 సైంటిఫిక్ సెషన్స్‌లో సమర్పించిన తాజా అధ్యయనం వెల్లడించింది. ఉటాలోని సాల్ట్ లేక్ సిటీలోని ఇంటర్‌మౌంటైన్ హెల్త్‌లో పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో రెండు ఇన్ఫ్లమేటరీ మార్కర్లు-జజూ27, ҳжా%-18-కాలుష్యం వచ్చే సమయంలో గుండె రోగుల్లో బాగా పెరుగుతాయని కనిపెట్టారు. అయితే ఇది గుండె జబ్బులు లేని వ్యక్తుల్లో ప్రభావాన్ని చూపలేదని తేలింది.ప్రస్తుతం భారతదేశంలో అత్యంత కాలుష్యభరితంగా మారిన నగరాల జాబితాను పరిశీలిస్తే ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రకారం దేశరాజధాని ఢిల్లీ ముందు వరుసలో నిలిచింది. దీని తర్వాత హర్యాణాలోని సోనీపేట్, గురుగ్రామ్ ఉండగా.. కర్ణాటకకు చెందిన గుల్బర్గా తర్వాతి స్థానంలో నిలిచింది. వీటి తర్వాత తమిళనాడులోని తిరుప్పూర్, హర్యాణాలోని ఫరీదాబాద్ ఉన్నాయి. ఇదే క్రమంలో యూపీ నుంచి బులంధర్, ఘజియాబాద్, హర్యాణా నుంచి రోహ్తక్, యూపీ నుంచి మీరట్ దేశంలోని టాప్10 పొల్యూటెడ్ నగరాల జాబితాలో ఉన్నాయి. అయితే నగరాల్లో పొల్యూషన్ పెరిగిపోవటం కార్డియో వాస్కులర్ సమస్యలను కలిగించి మరణాలకు దారితీస్తోందని నివేదిక ప్రకారం తెలుస్తోంది.భారతదేశంలోని నగరాలు తరచుగా ҳжావీ% 2.5 స్థాయిలను అధ్యయనంలో గమనించిన బెంచ్‌మార్క్‌ల కంటే చాలా రెట్లు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇది ఎక్కువ మంది ప్రజలను ప్రమాదంలోనికి నెట్టేస్తోందని తేలింది. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సహకారంతో నిర్వహించిన ఈ పరిశోధనలో గుండె జబ్బులు ఉన్న 44 మంది రోగులు, గుండె జబ్బులు లేని 35 మంది వ్యక్తుల రక్త నమూనాలను విశ్లేషించారు. అధిక కాలుష్యం ఉన్న రోజుల్లో, హార్ట్ స్టోక్ ప్రమాదం ఉన్న రోగులు స్థిరంగా ఇన్ఫ్లమేటరీ మార్కర్ల ఎలివేటెడ్ స్థాయిలను ప్రదర్శిస్తారని అధ్యయనం కనుగొంది. అయితే ఆరోగ్యకరమైన వ్యక్తుల విషయంలో పెద్దగా మార్పులు కనిపించలేదు. అందుకే కాలుష్యాన్ని తగ్గించి పచ్చదనాన్ని పెంచాలని ప్రభుత్వాలు సైతం ప్రజలకు సూచిస్తున్నాయి. దానికి అనుగుణంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.

## సికింద్రాబాద్-అయోధ్య ఎక్స్‌ప్రెస్‌కు ఏపీలో హాల్ట్ స్టేషన్లు, ఛార్జీలు ఇవే




హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో మరో విడత భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు ఎక్కబోతోంది. త్వరలో సికింద్రాబాద్ నుంచి ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య, వారణాశికి బయలుదేరి వెళ్లనుంది.దీనికి సంబంధించిన ప్యాకేజీని తాజాగా ఇండియన్ రైల్వేస్ క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ప్రకటించింది.దేశంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను అనుసంధానిస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ.. భారత్ గౌరవ్ పేరుతో ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తోన్న విషయం తెలిసిందే. వీటికి ప్రయాణికుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. ప్రారంభమైన అన్ని చోట్ల కూడా ప్రయాణికుల ఆదరణ భారీగా ఉంటోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఐఆర్‌సీటీసీ జోన్ల వారీగా భారత్ గౌరవ్ ప్రత్యేక రైళ్లను మరింత విస్తృతపరుస్తోంది. వాటి ట్రిప్‌ల సంఖ్యనూ పెంచుతోంది.ఈ క్రమంలో సికింద్రాబాద్ నుంచి అయోధ్య, వారణాశికి మరో ఎక్స్‌ప్రెస్ రైలును అందుబాటులోకి తీసుకుని వచ్చింది ఐఆర్‌సీటీసీ.ఉత్తరాది రాష్ట్రాల్లోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను కలుపుతూ కొత్తగా ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రకటించింది. తొమ్మిది రాత్రులు/10 పగళ్లు ఈ యాత్ర సాగుతుంది.ఈ నెల 11వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిరతో పాటు ఏపీలోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్లల్లో ఈ రైలుకు హాల్ట్ సౌకర్యం ఉంది.ఈ ప్యాకేజీలో పూరీ- కోణార్క్- గయ- వారణాశి- అయోధ్య- ప్రయాగ్ రాజ్ ఉన్నాయి. పూరీలో జగన్నాథ స్వామివారి ఆలయం, కోణార్క్‌లో సూర్య దేవాలయాన్ని సందర్శించవచ్చు. గయలో విష్ణుపాద, వారణాశిలో కాశీ విశ్వనాథుడు, అక్కడి కారిడార్, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ దేవి ఆలయాలను సందర్శించవచ్చు. సాయంత్రం గంగా హారతిని తిలకించవచ్చు.అయోధ్యలో శ్రీరామచంద్రులవారి ఆలయం, హనుమాన్ గర్హి, హారతి, అత్యంత ప్రాచీనమైన సరయూ నదిని దర్శించవచ్చు. ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం సందర్శనతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. ప్రయాగ్ రాజ్ నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 16,800 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 15,690 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. థర్డ్ ఏసీలో పెద్దలకు 26,650, పిల్లలకు 25,340 రూపాయలు, సెకెండ్ ఏసీ పెద్దలకు 34,910, పిల్లలకు 33,330 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

## పవిత్ర తిరుపతిలో ముంతాజ్ హోటల్స్‌పై తేల్చేసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు




అమరావతి : ఆధ్యాత్మిక నగరి, టెంపుల్ టౌన్ తిరుపతిలో ముంతాజ్ హోటల్స్ నిర్మాణం వ్యవహారం కొద్దిరోజులుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందువులను తీవ్ర ఆందోళనలకు గురి చేస్తూ వస్తోంది.కలియుగ వైకుంఠంలా అలరారుతున్న తిరుమలకు వెళ్లే మార్గంలో అలిపిరి సమీపంలో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం శరవేగంగా సాగుతోండటం దీనికి ప్రధాన కారణం.హిందువుల మనోభావాలకు విరుద్ధంగా అలిపిరి జూపార్క్ రోడ్డులో నిర్మితమౌతోన్న ముంతాజ్ హోటల్‌కు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని తిరుక్షేత్రాల రక్షణ సమితి, రాయల్ పీపుల్ ఫ్రంట్ అధ్యక్షుడు తుమ్మా ఓంకార్, రెడ్డి శేఖర్ రాయల్, సనాతన ధర్మ పరిరక్షణ సమితి నాయకులు ఇదివరకే డిమాండ్ చేశారు.టీటీడీ, తిరుపతి పవిత్రతను దెబ్బతీయడానికి గత ప్రభుత్వం దేవలోక్‌లో 60 ఎకరాల్లో 20 ఎకరాలు ముంతాజ్ హోటల్స్‌కు కేటాయించిందని ఆరోపించారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఈ 20 ఎకరాల్లో వంద విల్లాలను ముంతాజ్ హోటల్ యాజమాన్యం నిర్మించనుందని, అక్కడ విచ్చలవిడిగా మద్యం, మాంసం లాంటి విష సంస్కృతిని పెంపొందించేలా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని వాళ్లు మండిపడ్డారు. ఈ హోటల్‌కు కేటాయించిన స్థలాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.దీనిపై తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. 2014 నుంచి 2019 మధ్య అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం అలిపిరి సమీపంలో దేవలోకం పేరుతో ఓ భారీ పర్యాటక ప్రాజెక్ట్‌ను నిర్మించ తలపెట్టిందని, దీనికోసం అప్పట్లో 60 ఎకరాలను కేటాయించిందని అన్నారు.2019 తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం దీన్ని మార్చివేసిందని, దేవలోకం ప్రాజెక్ట్‌కు కేటాయించిన 60 ఎకరాల్లో 20 ఎకరాలను ముంతాజ్ హోటల్స్ నిర్మాణానికి మంజూరు చేసిందని వివరించారు. ఇప్పుడు ప్రభుత్వం మారిందని, మళ్లీ ఈ వివాదం తెర మీదికి వచ్చిన నేపథ్యంలో దీన్ని రద్దు చేయాలని తీర్మానించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు.ఈ తీర్మానాన్ని టీటీడీ పాలక మండలి సమావేశంలో సైతం ఆమోదించామని ఆయన అన్నారు. ముంతాజ్ హోటల్స్‌కు కేటాయించిన స్థలం లీజును వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేస్తోన్నామని చెప్పారు. ఈ మేరకు టీటీడీ పాలక మండలి ఆమోదించిన తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపిస్తామని పేర్కొన్నారు. ఆ స్థలాన్ని మళ్లీ టీటీడీకే అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరనున్నామని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.

# Why AAP rushed to get Shokeen as minister within a day of Gahlot's exit

The Aadm Aadmi Party (AAP) government in Delhi on Monday named Jat leader Raghuvinder Shokeen as a minister. The rush to get a Jat leader into prominence was visible as the Arvind Kejriwal-led party named Shokeen a minister in the Delhi government within 24 hours of Kailash Gahlot's exit from AAP.The rush to include Shokeen in Chief Minister Atishi's ministry also reveals the importance of Jat votes in Delhi's politics, more so ahead of the 2025 Delhi Assembly election.Kailash Gahlot, whoquit the AAP and joined the BJP on Monday, is a Jat leader from Najafgarh, a Jat-dominated seat in western Delhi bordering Haryana.Raghuvinder Shokeen is an MLA from Nangloi Jat, another Jat-dominated seat in West Delhi, which is around 12 km from Najafgarh."I would like to thank the party leadership. Honestly, I was very surprised because the truth is, I did not expect this opportunity. It is a big surprise for me," Shokeen told news agency PTI after being inducted into the Delhi Cabinet in the




presence of former deputy CM Manish Sisodia.While his inclusion in the Delhi Cabinet might have come as a surprise for Shokeen, it would hardly be that for political watchers. That's because of the role of the Jat community in the outcome of the Assembly election in Delhi, which is heading towards an Assembly early next year.Like Atishi, Shokeen, too, is a man on a singular mission -- of making Kejriwal the chief minister."The government is always confronted with challenges, and the Aam Aadmi Party's government in Delhi is no exception. Recently, Arvind Kejriwal Ji, the leader of AAP, was even in jail. But every time the party faces difficulties, we unite to overcome them. Together, we will once again make Arvind Kejriwal Ji the Chief Minister of Delhi," Shokeen told news agency IANS.To achieve that, he will need to consolidate Jat votes, for which he has been elevated as a Cabinet minister in Delhi.The Jat community, although constituting not more than 5.5% of Delhi's population, holds considerable sway in the rural and outer Delhi areas, especially the ones bordering Haryana.These seats, including that of Gehlot's Najafgarh and Shokeen's Nangloi Jat have a significant presence of Jats, and their support is crucial in swaying electoral outcomes.Not just in the rural bordering seats, the Jat community is a sizeable voting block in some of Delhi's urban seats, like Mehrauli and Mundka.Out of the 360 villages in Delhi, roughly 250 of them are inhabited by Jats. Additionally, many Jats have made Delhi their home after leaving their villages in Haryana, Rajasthan and Western Uttar Pradesh in the last few decades.After Delhi was recognised as a state in 1993, the BJP government was led by Sahib Singh Verma, a Jat leader from Delhi's Mundka, following a short stint with Madan Lal Khurana. Devendra Shokeen, another Jat leader, was made the minister for transport.Later, Sheila Dikshit's Congress government made Jat leaders Yoganand Shastri and Deep Chand Bandhu as ministers.In the 2024 Lok Sabha election, BJP's Kamaljeet Sehrawat, a Dahiya Jat, won the West Delhi parliamentary seat, of which Najafgarh is a part of.The upcoming Assembly elections in Delhi, scheduled for January-February 2025, make the retention of Jat support crucial for the AAP. The party, which has enjoyed back-to-back landslide victories in 2015 and 2020, is keen to secure a third consecutive term.

# Congress, NCP Spent Crores, Yet Couldn't Match BJP's Facebook Ad Expenditure



The campaigning for the high-stakes Maharashtra election ended on Monday, with the ruling BJP-led Mahayuti alliance vying to retain power and the Maha Vikas Aghadi (MVA) combine hoping for a strong comeback.However, beyond the slogans of "Batenge Toh Katenge" and "Ek Hain Toh Safe Hain", political parties have been splurging crores on Facebook advertisements targeting the assembly poll-ready states of Maharashtra and Jharkhand, with Maharashtra BJP leading the coverage.When it comes to expenditure, no one comes close to BJP. Maharashtra BJP is at the top of the list with an expenditure of a little above Rs 2.7 crore. The first runner-up is also the BJP with its Jharkhand unit. In the last 30 days, the Jharkhand BJP has spent a little above Rs 2.4 crore on Facebook's political advertisements. At No.3 is the Congress which spent a little above Rs 1.2 crore in the last 30 days.There is only one Maha Vikas Aghadi (MVA) ally in the list of 20 where Nationalist Congress Party - Sharadchandra Pawar features at No. 4, just after Congress, with an expenditure which is a little above Rs 1.2 crore. Together, Congress and NCP (SP)'s Facebook expenditure for one month comes at a little above Rs 2.4 crore. This amount is yet to touch the stand-alone Facebook expenditure of Maharashtra BJP at Rs 2.7 crore which got it 1,267 political advertisements in the last 30 days.While there is no place for Shiv Sena-UBT or other parties in this virtual fray, all allies of Mahayuti are present on the list - Ajit Pawar faction of NCP as well as Eknath Shinde faction of Shiv Sena. Sena features in the seventh position on last month's expenditure list with Rs 36 lakh and 196 advertisements.Similarly, NCP Official, which bears Ajit Pawar's photo, is next with an expenditure of Rs 30 lakh and 761 advertisements.There are also a few pages that made it to the top 20 that are typical of personal brandings like that of Devendra Fadnavis for Maharashtra, Nana Patole Samarthak, Ravindra Chavan or Dada Cha Wada. In the last one, Ajit Pawar promotes himself.With campaigning shifting from traditional to virtual means to grab the attention of those on-the-go, the BJP seems to be way ahead in the race.Voting for Maharashtra's 288 assembly seats will take place on November 20 and results will be declared on November 23.

# Iran-Israel War: US takes actions against Israel as Netanyahu targets Iran's nuclear sites, asks PM...




New Delhi: Tensions between Iran and Israel have escalated in recent months, with Israel targeting several of Iran's nuclear sites, provoking anger in Iran and leading to further complications.In this context, Israel has spoken with the elected U.S. President, Donald Trump. Israeli Prime Minister Benjamin Netanyahu stated that he had a conversation with Trump, and both countries are concerned about the Iranian threat.He said, "We are working together with the United States to prevent Iran from acquiring nuclear weapons." He also mentioned that the October 26 attack dealt a significant blow to Iran's nuclear program.Reports suggest that the United States is not happy with Netanyahu's actions. Recently, the US expressed concern over Israel's actions against civilians in Gaza. It has imposed sanctions on six locations operating in the West Bank. Israeli attacks in Gaza have caused significant damage to civilian property. U.S. State Department spokesperson Matthew Miller stated that Israel should take strict action against those undermining peace in the region.

**IAEA Issues Warning**

The head of the IAEA has recently warned that the scope for dialogue and diplomacy regarding Iran's growing nuclear program is diminishing, as the war continues in the Middle East and Donald Trump is set to return to the White House.IAEA chief Rafael Mariano Grossi recently visited Tehran. He undertook this visit to restore access for his inspectors to Iran's nuclear program. During his previous visits, he had limited success.

# Kuki Organisations To Hold 'Coffin Rally' Today To Commemorate 10 Youths Killed In Gunfight With Police





Kuki groups have announced a 'coffin rally' in Churachandpur, Manipur, today to express solidarity with the 10 youths killed in a gunfight with security forces during the Jiribam violence. Students from Class 10 onwards have been called to attend the rally, where they are asked to wear black shirts as a symbol of protest.According to a joint notice issued by the Zomi Students' Federation (ZSF), Kuki Students' Organisation (KSO), and Hmar Students' Association (HSA), 10 symbolic coffins will be carried to commemorate the deaths of the 10 youths, whose bodies remain in the mortuary of a local hospital.After undergoing autopsies at a hospital in Silchar, Assam, the bodies of the 10 individuals were brought back to Churachandpur, a Kuki-majority district, on Saturday afternoon. However, the police have stated that those killed in the confrontation with security forces were Kuki militants. They claimed that the attackers, dressed in camouflage and armed with advanced weapons, launched an assault on the Borobekra Police Station and a nearby CRPF camp in Jakuradhor, Jiribam district.Union Minister Amit Shah on Monday chaired a high-level meeting on current unrest in Manipur. Shah, who was in Maharashtra to campaign for elections in the state later in the week, cut short his visit to return to the national capital for the meeting, party leaders said.CRPF director general Anish Dayal Singh was also sent to Manipur to assess the situation. The situation escalated on Saturday, with locals targeting the homes of MLAs and ministers. Vehicles and parts of buildings were set on fire, gunfights broke out in the buffer zones between the hills and valley areas, and protesters blocked roads in the valley regions overnight.

రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM

# Maharashtra Elections 2024: Sikh Samaj Announces Support For MahaYuti Alliance, Cites Govt's Support To Community




Mumbai: Sikh Samaj Maharashtra, a group representing the Sikh community in Maharashtra, announced that they will support the Bharatiya Janata Party-led MahaYuti alliance in this week's polls to the state assembly.Addressing the media on Monday, Sant Harman Singh Khalsa of the group said that after public consultations in towns across the state it was decided that Sikhs should support the MahaYuti because of the government's support to the community.In October, the Maharashtra government issued an order reconstituting the Punjabi Sahitya Academy that had been defunct. The government has also set up a 11-member Sikh Represen tative Committee under the minorities development department to help the community access welfare programmes and to address demands and grievances of the community.The government also announced the appointment of the first Sikh member in the State Minority Commission. According to Sikh Samaj Maharashtra, there are 120 constituencies out of the total 288 where Sikh vote could be decisive."The Guru Nanak Naam Leva Sangat, along with Sikh, Hindu, Punjabi, Sindhi, Sikligar, Banjara, and Lubana communities, is highly appreciative of these positive measures. They are optimistic that the government will continue to work with the same intent and vision for the welfare of all communities in the future," said Khalsa.Bal Malkit Singh, Executive Chairman, Maharashtra State Punjabi Sahitya Academy and Convenor, Maharashtra Sikh Association, said, "The government has played a significant role in the social and economic upliftment of the Sikh community. It has not only made beneficial announcements but also taken historic steps for their development. Recently, for the first time, Sikh society and Guru Nanak Naam Leva Sangat were given proper representation in the Minority Commission by forming a committee of Sikh representatives. This is a landmark initiative," he added .Replying to questions from the media about killings of Sikhs abroad, allegedly by Indian intelligence agencies for the former's involvement in separatist activities, Khalsa said that the press meet was held only to announce the community's support for the MahaYuti coalition.Maharashtra Elections 2024: 'Ban On Political Campaigning During Silen ce Period Starting From 6 pm Today,' Reminds ECAsked about the farmer's agitation, the group said that the farm laws have been withdrawn. They said that a demand for Vande Bh arat trains linking Mumbai with Amritsar and Nanded, two important holy cities, have been made with the government.

# Beggar Family Hosts Lavish Feast for 20,000 in Pakistan

Mumbai, November 18: In a shocking turn of events in Gujranwala, Pakistan, a beggar family has sparked widespread disbelief by hosting an extravagant feast for about 20,000 people despite claiming to live off begging.The lavish event, organized to mark the 40th day of the family's grandmother's death, cost a staggering 1.25 crore Pakistani rupees (approximately INR 38 lakh). The family not only provided a grand spread but also arranged for 2,000 vehicles to transport guests to the venue near Rahwali Railway Station, raising questions about the true financial status of those who often rely on charity.The feast, which included a wide selection of traditional dishes like Siri Paye, murabba, mutton, naan matar ganj (sweet rice), and various desserts, was a sight to behold. In order to cater to the massive crowd, around 250 goats were slaughtered. As videos of the grand event surfaced, showing the immense scale of the gathering, they quickly went viral.

Netizens React To Grand Feast By Beggar

While some applauded the family for their generosity, many others were left questioning how a family living off begging could fund such a lavish occasion, leading to widespread speculation about the source of their wealth.

# Gangster Lawrence Bishnoi's brother Anmol Bishnoi arrested in US



MUMBAI: Anmol Bishnoi, the younger brother of gangster Lawrence Bishnoi, has been arrested in California in the US, a report said. According to sources, Anmol may be extradited to India.The NIA had offered a reward of Rs 10 lakh to anyone providing information about Anmol.Anmol is accused in several cases, including the murder of renowned Punjabi singer Sidhu Moosewala, the murder of former Maharashtra minister Baba Siddique and the firing outside actor Salman Khan's residence in Mumbai. According to NIA, Anmol had conspired to carry out the murder of Baba Siddique. Anmol, who controlled the crime syndicate following the arrest of Lawrence Bishnoi, fled to Canada last year. Lawrence is currently in Sabarmati Jail in Gujarat.Earlier this month, the Mumbai Crime Branch had initiated efforts to bring Anmol home from the US. A special court in Maharashtra has also issued a non-bailable warrant against him. Anmol is an accused in two cases registered by the National Investigation Agency. Interpol has issued a red corner notice against him.

# Rs 1,000 Crore Seized Ahead Of State Elections, 7 Times More Than 2019



The enforcement agencies have seized over Rs 1,000 crore worth of cash, liquor and other inducements in the ongoing elections in Maharashtra, Jharkhand and across 14 states where bypolls are being held, the Election Commission said Monday.Out of Rs 1,000 crore, 858 crores has been seized from Maharashtra and Jharkhand, which is 7 times the seizures done during the assembly elections in 2019, the poll body said.In 2019 assembly elections, Maharashtra recorded seizures worth Rs. 103.61 crore while for Jharkhand it was Rs. 18.76 crore.The second round of voting in Jharkhand will take place on November 20. Maharashtra will vote on the same day. The votes for both states will be counted on November 23."In Maharashtra, seizures were recorded in all cohorts across all districts, much higher than previous assembly elections. A few noteworthy operations included seizure of Rs. 3.70 crore of cash from a suspicious Jeep in Wada police station area in Palghar District. In another noteworthy incident, in Jamod AC of Buldhana district, 4500 kg of Ganja plants worth Rs 4.51 crore were seized. In Raigad, Rs. 5.20 crore worth of silver bars were seized," said the poll body.The poll body said it focus on curbing the role of money power in the elections has resulted in increased volume of seizures.Chief Election Officer Rajiv Kumar has directed all officials and observers to continue strict watch over next two days and curb distribution of any inducements till polling is complete."Jharkhand also witnessed record seizures and this time focus was also to curb illicit mining activities which resulted in seizures of illegal mining materials and machines involved. In a single incident, Rs. 2.26 crore worth of illegal mining material was seized in Rajmahal AC in Sahibganj district and many such actions included seizures related to illegal mining activities," read the statement.In Daltonganj, 687 kg of poppy straw was seized, while in Hazaribagh 48.18 Kg of Marijuana was seized, said the Commission.In Rajasthan, 449 cartons of liquor consignment, hidden behind many layers of boxes of potatoes, was seized at Nagaur while in transit from one neighbouring state to another, said the poll body."The surge in seizures involves an extensive monitoring process, which starts months before the announcement of elections. It included an array of activities like sensitising and reviewing enforcement agencies for more coordinated and comprehensive monitoring, marking of expenditure sensitive constituencies, ensuring adequate field teams, training on expenditure monitoring systems and appointment of experienced officers as Expenditure Observers," said the poll body.The poll body said the seizures were also the result of investments made in information technology."Information Technology is also heavily used through inhouse software ESMS (Election Seizure Management System) for real-time monitoring and sharing of information amongst multiple agencies for a wider deterrence," it said.

# Tirupati Temple Implements New Darshan System, Now You Can Visit in Just 2 Hours, VIP Quota Scrapped



Tirupati Temple has reva mped its darshan system, ensuring that devotees no longer have to wait in long lines. The Tirumala Tirupati Devasthanams (TTD) board has introduced a new system, where devotees will be able to have darshan of Lord Venkateswara in just two hours, thanks to the use of Artificial Intelligence and advanced technology. Previously, devotees had to wait 20 to 30 hours for darshan, with around 1 lakh visitors daily. The new system aims to streamline the process, making darshan more accessible and efficient.In a significant move, the board has decided to scrap the 'Special Entry Darshan' quota, which often led to controversies around VIP darshan. This decision has been made to avoid future disputes on this matter. Additionally, a special darshan arrangement will be made for local citizens on the first Tuesday of every month. Political statements will also be banned within the temple premises, with legal action to be taken against violators.Recently, a controversy erupted over the quality of the prasadam offered at the temple, when adulterated ghee was found in the famous laddus. Following this, the board has implemented stricter measures to ensure the quality of the prasadam.With these new changes, devotees can expect a more efficient and improved darshan experience at the Tirupati Temple.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM










# ఊరించి.. ఆఖర్లో దూరమై! కోట్లాది గుండెలు పగిలిన రోజు..



భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించిన సంగతి తెలిసిందే.టీమ్ఇండియా అద్భుతమైన ఆటతీరుతో వరుసగా పది మ్యాచ్‌లు గెలిచి ఫైనల్‌కు చేరింది. సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 70 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించిన రోహిత్ సేన.. టైటిల్ పోరులో తడబడింది. ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో భారత్ ఓటమి పాలైంది. లీగ్ దశలో కంగారూలను కంగు తినిపించిన టీమ్ఇండియా ఫైనల్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగింది. కానీ, అక్కడ ఒత్తిడికి లోనై టైటిల్‌ను చేజార్చుకుంది. ఈ ఓటమితో కోట్లాదిమంది భారతీయుల గుండెలు బరువెక్కాయి. భారత క్రీడాభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసిన ఈ మ్యాచ్ జరిగి సరిగ్గా నేటికి ఏడాది.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోవడం టీమ్ఇండియాకు మైనస్‌గా మారింది. టాస్ గెలిచిన కంగారూలు టీమ్ఇండియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలుత భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌటైంది. రోహిత్ శర్మ (47), విరాట్ కోహ్లి (54), కేఎల్ రాహుల్ (66) రాణించారు. అనంతరం ఈ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా నాలుగు వికెట్లు కోల్పోయి 43 ఓవర్లలోనే ఛేదించింది. ట్రావిస్ హెడ్ (137) శతక్కొట్టి భారత్ మూడో ప్రపంచ కప్ ఆశలపై నీళ్లు చల్లాడు. మార్నస్ లబుషేన్ (58) అర్ధ శతకం బాదాడు. టీమ్ఇండియా బలంపరంగా చూస్తే మరింత స్కోరు చేయాల్సింది. కానీ, శుభ్‌మన్ గిల్ (4), శ్రేయస్ అయ్యర్ (4), సూర్యకుమార్ యాదవ్ (18), రవీంద్ర జడేజా (9) నిరాశ పర్చారు. ఫైనల్‌లో ఓటమితో కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ ప్రపంచ కప్ కల నెరవేరలేదు. అయితే, టీమ్ఇండియా 2024 టీ20 ప్రపంచకప్ సాధించడం వారికి ఉపశమనాన్ని ఇచ్చింది.

# బోర్డర్-గావస్కర్ ట్రోఫీ: ఎలా మొదలైంది, ఈ పేరెలా వచ్చిందంటే?




క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ 2024-25 సిరీస్ ప్రారంభానికి మరికొన్ని రోజులే మిగిలి ఉంది.నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్టుతో సిరీస్ మొదలుకానుంది. భారత్, ఆసీస్ మధ్య ఎన్ని సిరీస్‌లు జరిగినా బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రత్యేకతే వేరు. మిగతా సిరీస్‌ల్లో ఫలితం ఎలా ఉన్నా ఈ సిరీస్‌లో గెలవడాన్ని మాత్రం ఇరు జట్లు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటాయి. ఆద్యంతం నువ్వా-నేనా అన్నట్లుగా సాగే సిరీస్ యాషెస్ సిరీస్‌ను తలపిస్తుంది. రెండు మేటి జట్ల మధ్య జరిగే ఈ సిరీస్ ఎప్పుడు ప్రారంభమైం?, ఆ పేరెలా వచ్చింది?, ఏ జట్టు ఎన్నిసార్లు గెలిచింది? అనే విషయాలను తెలుసుకుందాం.

**ఆ ఆలోచనతో మొదలైంది**

బోర్డర్-గావస్కర్ ట్రోఫీ 1996లో ప్రారంభమైంది. ఆ ఏడాది ఏకైక టెస్టు మ్యాచ్ కోసం ఆస్ట్రేలియా భారత పర్యటనకు వచ్చింది. ఈ క్రమంలోనే ఇరుజట్లకు విశేష సేవలందించిన దిగ్గజ క్రికెటర్లు సునీల్ గావస్కర్, అలెన్ బోర్డర్ గౌరవార్థం ఒక సిరీస్ నిర్వహిస్తే బాగుంటుందని ఇరుదేశాల బోర్డులు నిర్ణయించాయి. ఆలస్యం చేయకుండా ఈ సిరీస్‌కు 'బోర్డర్-గావస్కర్ ట్రోఫీ'గా నామకరణం చేశారు. తొలి సిరీస్‌ను టీమ్ఇండియా కైవసం చేసుకుంది. అలా మొదలైన ఈ సిరీస్ ఇప్పటికీ విజయవంతంగా ముందుకు సాగుతోంది. గావస్కర్, అలెన్ బోర్డర్ టెస్టుల్లో 10,000 కంటే ఎక్కువ పరుగులు చేసి తమ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించారు.

**టీమ్ఇండియాదే హవా**

ఇప్పటివరకు ఈ సిరీస్‌ను 16 సార్లు నిర్వహించగా.. భారత్ 10 సార్లు విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియా (ఞూబర్‌త్ఝశ్రీఝ%) ఐదుసార్లు విజయం సాధించగా.. ఒకసారి (2003/04) డ్రా అయింది. చివరిగా నిర్వహించిన నాలుగు సిరీస్‌ల్లోనూ టీమ్ఇండియానే విజయ ఢంకా మోగించింది. భారత్‌లో బోర్డర్-గావస్కర్ ట్రోఫీని 9 సార్లు నిర్వహించగా.. ఆసీస్ ఒక్కసారి మాత్రమే (2004/05) విజేతగా నిలిచింది. గతంలో కంగారుల గడ్డపై తడబడిన టీమ్ఇండియా.. 2017 నుంచి ఆధిపత్యం చెలాయిస్తోంది. వరుసగా రెండుసార్లు ఆస్ట్రేలియాను వారి సొంతగడ్డపై ఓడించింది. త్వరలో ప్రారంభంకానున్న సిరీస్‌లో కంగారులను కంగుతినిపించి హ్యాట్రిక్ కొట్టాలని టీమ్ఇండియా తహతహలాడుతోంది. మొత్తం మీద బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో 56 మ్యాచ్‌లు జరగ్గా.. టీమ్ఇండియా 24, ఆస్ట్రేలియా 20 మ్యాచ్‌ల్లో విజయం సాధించాయి. 12 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

# స్పైసీ లుక్స్‌తో లవ్లీ బ్యూటీ.. స్టన్నింగ్!

షాన్వి శ్రీవాత్సవ.. తన అందం, టాలెంట్ తో పాటు స్టైల్‌స్టేట్‌మెంట్‌తోనూ ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా ఎట్రాక్ట్ చేస్తుంటుంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన మరికొన్ని ఫోటోలు ఆమె స్టైల్‌కు, గ్రేస్‌కు ప్రత్యక్ష ఉదాహరణ. బ్లాక్ కలర్ ట్రెండీ అవుట్‌ఫిట్‌లో షాన్వి తన గ్లామర్ అందాలను మరింతగా ఎలివేట్ చేస్తూ కనిపిస్తోంది. మొదటి ఫోటోలో షాన్వి నడుము వయ్యారాన్ని చూపుతూ కుర్రాళ్ల మనసులను దోచేస్తోంది.ఆమె చుట్టూ ఉన్న లైటింగ్ డిజైన్‌తో కలగలిపి అందంగా మెరిసిపోతుంది. ఈ ఫోటోకి "గర్ల్స్ లైక్ టు బ్లింగ్" అనే క్యాప్షన్ షాన్వి ఫ్యాషన్‌పై తన ఆసక్తిని తెలియజేస్తుంది. రెండో ఫోటోలో మిర్రర్ సెటప్‌ను ఉపయోగిస్తూ ఆమె అందాన్ని కొత్త కోణంలో హైలైట్ చేసింది. ఈ ఫోటోలో ఆమె ఎక్స్‌ప్రెషన్స్ కూడా అద్భుతంగా ఉండటంతో ఆమె మరింత హైలెట్ అయ్యింది.మూడో ఫోటోలో, మరింత హాట్ లుక్‌తో సరికొత్త డెఫినిషన్ ఇస్తోంది. ఆమె అవుట్‌ఫిట్ డిజైన్ మరియు సన్నని బంగారు గొలుసులు ఆమె లుక్‌ను మరింత ప్రత్యేకంగా మార్చాయి. షాన్వి కెరీర్ జర్నీ చూసుకుంటే 2012లో 'లవ్లీ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన షాన్వి, ఆ సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత పలు తెలుగు చిత్రాలలో నటించినా, ఎక్కువగా అవకాశాలు రాకపోవడంతో కన్నడ ఇండస్ట్రీలోకి వెళ్లి అక్కడ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది.కన్నడలో ఆమె చేసిన 'మాస్టర్ పీస్', 'భజరంగీ 2' వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించాయి. తన టాలెంట్‌తో పాటు గ్లామర్‌ను సరిగ్గా ఉపయోగించుకోవడంతో ఆమెకు వరుస అవకాశాలను తెచ్చిపెట్టింది. సోషల్ మీడియాలో షాన్వి యాక్టివ్‌గా ఉంటూ తరచుగా గ్లామర్ ఫోటోషూట్లను షేర్ చేస్తుంటుంది. ఆమె ఫ్యాషన్ పిక్స్, ట్రెడిషనల్ లుక్స్, వెస్టన్ అవుట్‌ఫిట్స్ అన్నీ కూడా ఆమె అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. షాన్వి ఇప్పుడు తనకు వచ్చిన మంచి అవకాశాలను మరింత పదును పెడుతూ కెరీర్‌లో ఎదిగే దిశగా ప్రయాణిస్తోంది. మరి రాబోయే రోజుల్లో అమ్మడు ఇంకా ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి.



# బ్లాక్ చీరలో మతి పోగొట్టే అందం

తెలుగు ప్రేక్షకులకు చిన్నారి పెళ్లి కూతురు సీరియల్‌తో బాల నటిగా పరిచయం అయిన అవికా గోర్ తక్కువ సమయంలోనే మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. హిందీ సీరియల్స్ ద్వారా హిందీలోనే కాకుండా అన్ని చోట్ల మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న అవికా గోర్‌కి హీరోయిన్‌గా తెలుగులో మొదటి అవకాశం దక్కింది. 'ఉయ్యాల జంపాల' సినిమాతో అవికా హీరోయిన్‌గా పరిచయం అయింది. మొదటి సినిమాతో నటిగా మంచి మార్కులు సొంతం చేసుకోవడంతో పాటు, కమర్షియల్‌గా ఆ సినిమా హిట్ సొంతం చేసుకున్న నేపథ్యంలో హీరోయిన్‌గా మంచి సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది.ఉయ్యాల జంపాల సినిమాతో వచ్చిన సక్సెస్‌ను సద్వినియోగం చేసుకుని పలు ఆఫర్లు సొంతం చేసుకుంది. సినిమా చూపిస్తా మావతో మరో విజయాన్ని ఈ అమ్మడు సొంతం చేసుకుంది. అయితే ఈమె కొన్ని అనవసర ఎంపికల కారణంగా కెరీర్‌లో ఫ్లాప్స్ పడ్డాయి. దాంతో ఆఫర్లు కాస్త తగ్గాయి. ఆ మధ్య కాస్త బరువు ఎక్కువ అయింది అంటూ విమర్శలు రావడంతో దాదాపు రెండేళ్ల గ్యాప్ తీసుకుని నేచురల్‌గా సన్నబడి మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రీ ఎంట్రీతో టాలీవుడ్‌లో కుమ్మేస్తాను అనుకున్న అవికా గోర్‌కి నిరాశే మిగిలింది. అయితే సోషల్ మీడియాలో మాత్రం తన జోరు కంటిన్యూ చేస్తోంది.రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలతో ముద్దుగుమ్మ అవికా గోర్ ఆకట్టుకుంటూ ఉంది. తాజాగా బ్లాక్ చీర కట్టులో మతి పోగొడుతోంది. సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో చేస్తేనే ఫోటోలు వైరల్ అవుతాయి. చీర కట్టులో క్లీవేజ్ షో చేస్తూ, నడుము నాభి అందాలను చూపిస్తేనే నెటిజన్స్ లైక్ చేస్తారు. కానీ అవేవి లేకుండా బ్లాక్ చీర కట్టులో నిండుగా కనిపించినా అవికా గౌర్ కి మంచి స్పందన దక్కింది. ఈ ఫోటోల్లో అవికా చాలా బాగుంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తే, ఇంతటి అందమా అంటూ నోరు వెళ్లబెడుతున్న వారు కొంతమంది ఉన్నారు.మొత్తంగా బ్లాక్ చీర కట్టులో అవికా గోర్ మతి పోగొట్టేస్తోంది అంటూ తెగ లైక్ చేస్తూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం అవికా ఈ ఫోటోలతో వైరల్ అవుతోంది. ఆ మధ్య ఈమె స్కిన్ షో చేస్తూ, హొయలు పోతూ షేర్ చేసిన ఫోటోలతో పోల్చితే ఈ బ్లాక్ చీర కట్టు ఫోటోలు మరిం త అందంగా ఉన్నాయి అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయి అందగత్తెకు దక్కా ల్సిన ఆఫర్లు దక్కడం లేదు. మరో పదేళ్లు ఈ అమ్మడు సినిమాలు చేయగల సత్తా ఉంది. కానీ ఆఫర్లు మాత్రం అంతంత మాత్రంగానే వస్తున్నాయని ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# రౌండ్ అప్ చేసుకుని మరీ కొడుతున్న న్యాచురల్ స్టార్..!



ప్రస్తుతం టాలీవుడ్ హిట్ మిషన్ గా మరి వరుస విజయాలతో అటు పర్సనల్ గా కెరీర్ గ్రాఫ్ పెంచుకుంటూ ఇండస్ట్రీకి కూడా తన వంతు సాయం చేస్తున్నాడు న్యాచురల్ స్టార్ నాని. నాని సినిమా కథ ఉంటుంది.. ఆడియన్స్ ని మెప్పించే కథనం కూడా ఉంటుంది. అందుకే అతని సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఫెయిల్ అవ్వకుండా దూసుకెళ్తున్నాయి. కొందరు హీరోలు సక్సెస్ కోసం ఏదేదో చేస్తుంటారు కానీ నాని మాత్రం తాను సెట్ చేసిన కాంబోతోనే హిట్ కొడతాడు.నాని జడ్జిమెంట్ రేంజ్ ఎలాంటిదో అతను సాధిస్తున్న విజయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. ఐతే ప్రస్తుతం నాని వరుస సినిమాలు లైన్ లో పెట్టాడు. వీటితో పాటు టాలెంటెడ్ మేకర్స్ ని గురి పెడుతున్నాడు. నాని చేస్తున్న హిట్ 3 ప్రస్తుతం సెట్స్ మీద ఉండగా ఆ సినిమా తర్వాత శ్రీకాంత్ ఓదెలతో సినిమా లైన్ లో ఉంది. హిట్ 3 పూర్తి చేశాకే శ్రీకాంత్ సినిమా మొదలవుతుందని తెలుస్తుంది.మరోపక్క సుజిత్ డైరెక్షన్ లో నాని సినిమా కూడా ఉంది. ఆ సినిమాకు బ్యాక్ గ్రౌండ్ వర్క్ నడుస్తుంది. సుజిత్ ఎప్పుడైతే పవర్ స్టార్ తో చేస్తున్న ఓజీ పూర్తి చేస్తాడో అప్పుడు నాని సినిమా సెట్స్ మీదకు వెళ్తుంది. ఇక నాని మలయాళ దర్శకుడు విపిన్ దాస్ తో కథా చర్చలు నిర్వహించినట్టు తెలుస్తుంది. మలయాళంలో వరుస సూపర్ హిట్ లు అందిస్తున్న డైరెక్టర్ విపిన్ దాస్ సౌత్ అంతా పాపులారిటీ తెచ్చుకున్నాడు.అతను డైరెక్ట్ చేసిన గురువాయుర్ అంబలనడయిల్, జయ జయ జయహే సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. నానితో కూడా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ ప్లాన్ చేస్తున్నారట విపిన్ దాస్. నానిని కలవడం కథ చెప్పడం జరిగిందట. త్వరలోనే ఈ కాంబో సినిమా ప్రకటన వస్తుందని తెలుస్తుంది. ఈమధ్య కాలంలో కాన్ స్టంట్ హిట్లు కొడుతూ సత్తా చాటుతున్న నాని ఇప్పుడు తన మార్కెట్ పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. అందులో భాగంగానే మలయాళ దర్శకుడిని లైన్ లో పెట్టినట్టు తెలుస్తుంది.నాని ఫోకస్ చేశాడు అంటే అది వేరే లెవెల్ అన్నట్టే లెక్క. మరి నాని చేయబోతున్న ఈ సినిమాల లెక్క ఎలా ఉంటుందో చూడాలి. శైలేష్ కొలను హిట్ 3 పర్ఫెక్ట్ క్రైమ్ థ్రిల్లర్ గా రాబోతుండగా శ్రీకాంత్ ఓదెల సినిమా మరో దసరా కాదు కాదు అంతకు మించి ఉండేలా చూస్తున్నారు. నాని సినిమాల లైన్ చూసి ఫ్యాన్స్ అంతా ఖుషి అవుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM